# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com

www.todaytelangananews.com



TO-DAY TELANGANA

Telugu News Paper

టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక

నిజం మా నైజం


పంచాంగం - 12 జనవరి 2026 - సోమవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - హేమంత ఋతువు
పుష్య మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:52
సూర్యాస్తమయం - సా. 5:55
తిథి - నవమి మ. 12:43 వరకు
తరువాత దశమి
సంస్కృత వారం - ఇందు వాసరః
నక్షత్రం - స్వాతి రా. 9:00 వరకు
తరువాత విశాఖ
యోగం - ధృతి సా. 6:09 వరకు
కరణం - గరజి మ. 12:43 వరకు, గరజి మ. 12:43 వరకు
వర్జ్యం - తె. 3:23 నుండి తె. 5:11 వరకు
దుర్ముహూర్తం - మ. 12:46 నుండి మ. 1:30 వరకు, మ. 2:58 నుండి మ. 3:43 వరకు
రాహుకాలం - ఉ. 8:15 నుండి ఉ. 9:38 వరకు
యమగండం - ఉ. 11:01 నుండి మ. 12:24 వరకు
గుళికకాలం - మ. 1:47 నుండి మ. 3:10 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 5:16 నుండి ఉ. 6:04 వరకు
అమృత ఘడియలు - ఉ. 11:13 నుండి మ. 1:00 వరకు
అభిజిత్ ముహూర్తం - మ. 12:02 నుండి మ. 12:46 వరకు


సంపుటి: 3 సంచిక: 105 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సోమవారం, జనవరి 12 2026 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


## స్వతంత్రానంతరం దేశ చరిత్రను
# చెరిపివేసేందుకు కుట్రలు

### - సోమనాథ్ శౌర్య యాత్రలో మోదీ

**గుజరాత్:** స్వాతంత్రత్యానంతరం దేశ చరిత్రను చెరిపివేసేందుకు కొందరు కుట్రలు పన్నారని ఆరోపించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. నిజమైన చరిత్రలోని హింస, ద్వేషం, ఉగ్రవాదాన్ని దాచిపెట్టి, సంపంద కోసం సోమనాథ్‌పై దాడి చేశారని చెప్పారని గుర్తు చేశారు. సర్దార్ పటేల్? సోమనాథ్ ఆలయాన్ని పునర్? నిర్మించాలని అనుకుంటే చాలా మంది అడ్డుకున్నారని విమర్శించారు. వెయ్యేళ్ల క్రితం దురాక్రమణదారులు ఈ ప్రాంతాన్ని సొంతం చేసుకున్నామని భావించారని, కానీ నేటికీ ఆలయంపై జెండా ఎగురుతుందన్నారు. ఇదే భారత శక్తి సామర్థ్యాలను, బలాన్ని ప్రపంచానికి చాటి చెపుతుందని అన్నారు. గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయంలో నిర్వహించిన స్వాభిమాన్? పర్వ్? కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."గజినీ నుంచి ఔరంగజేబ్ వరకు అనేక మంది సోమనాథ్? ఆలయాన్ని ధ్వంసం చేసేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. అచ్చం అలాగే మన దేశాన్ని నాశనం చేసేందుకు విదేశీ దురక్రామణదారులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. కానీ వారు సోమనాథ్?ను, భారత్‌ను ఏం చేయలేరు. 1,000 ఏళ్ల క్రితం మన పూర్వీకులు సోమనాథ్ ఆలయం కోసం వారి ప్రాణాలను అర్పించారు. దురాక్రమణదారులు ఆలయాన్ని ధ్వంసం చేసి విజయం సాధించామని అనుకున్నారు. కానీ వెయ్యేళ్ల తర్వాత కూడా సోమనాథ్ ఆలయంపై ఇంకా జెండా ఎగురుతూనే ఉంది. భారత అస్థిత్వానికి, గౌరవానికి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్? అనేది ప్రతీక. ఒకవేళ సోమనాథ్? ఆలయం సంపద కోసమే అయితే, మొదటి సారి జరిగింది సరిపోయేది. కానీ ఆలయంపై పదేపదే దాడి చేసి దేవుడిని అపవిత్రం చేశారు. సోమనాథ్? స్వాభిమాన్ యాత్రకు వెయేళ్లు, ఆలయ పునర్ నిర్మాణానికి 75 ఏళు పూర్తయ్యాయి. సోమనాథ్? ఆలయ చరిత్ర కేవలం విధ్వంసం, ఓటమి గురించే కాదు. ఇది పునర్?నిర్మాణం, విజ యానికి సంబంధించిన కథ. కొందరు దురాక్రమణ దారులు చరిత్రను ప్రయత్నిం చారు. కానీ సోమనాథ్ ఆలయం ఇప్పటికీ బలంగా నిలబడింది. అలాంటి సోమనాథ్? ఆలయ ట్రస్ట్? ఛైర్మన్?గా సేవలందించే అవకాశం రావడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. వెయ్యి మంది విద్యార్థులు 72 గంటల పాటు నిరంతరాయంగా ఓంకార మంత్రాన్ని పఠించారు.



## మేడారానికి తరలివెళ్తున్న
# భక్త జనం

### - వనదేవతల సన్నిధిలో భారీ రద్దీ!

**ములుగు:** సమ్మక్క-సారలమ్మ ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర. సంక్రాంతి పండుగ సెలవులు ప్రారంభం కావడంతో మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు భక్తులు ముందుగానే తరలివెళున్నారు. దీంతో మేడారంలోని గద్దెల ప్రాంగణంతోపాటు జంపన్న వాగు పరిసరాలు భక్తుల తో కిటకిటలాడుతున్నాయి. వాస్తవానికి జనవరి 28 నుంచి 31 వరకూ మహాజాతర కొనసా గనుంది. కానీ, అప్పటికి విపరీతమైన రద్దీని దృష్టిలో ఉంచుకొని వనదేవతలకు ముందస్తు మొక్కు లు చెల్లించుకుంటున్నారు భక్తులు. భక్తుల జంపన్న వాగులో పుణ్యస్నానం ఆచరించిన తర్వాత సమ్మక్క-సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దె వద్దకు చేరుకొని పుసుకు, కుంకుమ సమర్పి స్తారు. అలాగే వనదేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) తూకంలో సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. మేడారం వైపు వేలాది వాహనాలు రావడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ములుగు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. వస్రా, తాడ్వాయి పాయింట్ల వద్ద అదనపు బలగాలను మోహరించారు. గతంలో తలెత్తిన ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులతో పాటు గద్దెల వద్ద క్యూలైన్లను పర్యవేక్షిస్తున్నారు. బస్టాండ్ తో పాటు ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా పోలీసులకు, వాలంటీర్లకు, అధికారులకు భక్తులు సహకరించాలని ఆలయ సిబ్బంది కోరుతున్నారు. ఈ రోజు(ఆదివారం) తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క మేడారాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.



## రాజకీయాల్లో కుటుంబ వారసత్వం
# నేను ప్రోత్సహించను

**హైదరాబాద్ :** పరిపాలనాపరంగా రాష్ట్రాలుగా విడిపోయినా, తెలుగు ప్రజలంతా కలిసి మెలిసి ఉన్న దృష్ట్యా తెలంగాణ రాజధాని హైదరాబాద్ తరహాలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కూడా అభివృద్ధి చెందుతోందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు అన్నారు. రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని స్వర్ణ భారత్ ట్రస్ట్ ప్రాంగణంలో హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబురాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, ఎంపీ కె.లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్ర రావు, ప్రముఖ సినీ నటులు బ్రహ్మానందం, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, ప్రకాశ్ గౌడ్, ముప్పవరపు ఫౌండేషన్ అధ్యక్షుడు హర్షవర్ధన్, స్వర్ణ భారత్ ట్రస్టు ట్రస్టీ దీపా తదితరులు పాల్గొన్నారు. ట్రస్ట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన "ముప్పవరపు ఫౌండేషన్ణ' భవనం ప్రారంభోత్సవం చేశారు. ఇద్దరు సీఎంలు అంగీకరించారు : సంక్రాంతి పండుగ మన జీవితాల్లో నవ్య క్రాంతి తీసుకురావాలని వెంకయ్యానాయుడు ఆకాంక్షిం చారు. మూలాల్లోకి వెళ్లి బంధు, మిత్రులతో కలిసి సామూహికంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మన మాతృ భాష తెలుగు సంరక్షణ కోసం ఇటీవల దివంగత రామోజీరావు జయంతి వేళ ఆయన గుర్తుగా పరిపాలన తెలుగులో చేయాలని ఇరు రాష్ట్రాల సీఎంలకు సూచించానని వెంకయ్య నాయుడు తెలిపారు. ప్రసంగాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో కొనసాగాలన్న సూచన మేరకు ఇద్దరు సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి అంగీకరించారని గుర్తు చేశారు. తాజాగా ఒక సమీక్షలో కలెక్టర్ ఆంగ్లంలో మాట్లాడబోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారించి తెలుగులో మాట్లాడించారని గుర్తు చేశారు. రాజకీయాల్లో కుటుంబ వారసత్వం తాను ప్రోత్సహించబోనని, అందుకే తన పిల్లలను రాజకీయాల్లోకి తీసుకురాలేదని స్పష్టం చేశారు."మన భవిష్యత్ బాగుండాలంటే ప్రకృతితో కలిసి జీవించాలి. మన పండగలన్నీ కూడా ప్రకృతితో ముడిపడి ఉన్నాయి. పంటలన్నీ ఇంటికి చేరే రోజుల్లో సంక్రాంతి పండగ ఏర్పాటు చేశారు. ఈ మధ్య వాతావరణ మార్పుల వల్ల రుతువులు మారుతున్నట్లు ఉంది. మనుషులు మారుతున్నట్లే రుతువులూ మారుతున్నాయి. ఎన్ని మారినా మన సంస్కృతి- సంప్రదాయాలు కాపాడుకోవాలి. తెలుగులో చక్కని పిలుపులు ఉన్నాయి. సోదరుడిని బ్రోకర్ అని పిలిచినట్లు బ్రో అని అంటున్నారు. మదర్ ఇన్‌లా, ఫాదర్ ఇన్‌లా అని అంటున్నారు. ఇది



## తెలంగాణకు 'చలి'గండం



**హైదరాబాద్ :** రానున్న 3 రోజులు గజగజలు మరింత తీవ్రంరాష్ట్రంలో చలి చంపేస్తోంది. శీతల గాలులతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతు న్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. రాత్రి నుంచి ఉదయం వరకు చలి వణికిస్తుంటే, ఉదయం 8 గంటల నుంచి 11 గంటల మధ్య, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల మధ్య శీతల గాలులు పంజా విసురుతున్నాయి. శనివారం సాయంత్రం నుంచి ఆదివారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్?లో అత్యల్పంగా 7 డిగ్రీల సెల్సియస్, సంగారెడ్డి జిల్లా కోహీర్?లో 7.9 డిగ్రీల సెల్సియస్ ఉండగా, 8 జిల్లాల్లో 10.1 డిగ్రీల నుంచి 11 డిగ్రీల మధ్య, 12 జిల్లాల్లో 10 డిగ్రీల్లోపు, మిగిలిన జిల్లాల్లో 11.1 నుంచి 14 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## మంత్రి పొంగులేటి
# కీలక వ్యాఖ్యలు

### - ఇక నుంచి ఇద్దరు ఎమ్మార్వోలు



**పెద్దపల్లి జిల్లా :** తెలంగాణలోని ప్రధాన పట్టణాల్లో పరిపాలనను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జనాభా ఎక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో ఇకపై అదనపు తహశీల్దార్లను నియమించనున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఒకటిన్నర లక్షల నుండి రెండు లక్షల జనాభా ఉన్న పట్టణాలు అనేకం ఉన్నాయి. ఇంత భారీ జనాభాకు కేవలం ఒక్కరే తహశీల్దార్ ఉండటం వల్ల రెవెన్యూ సేవల్లో జాప్యం జరుగుతోందని ప్రభుత్వం గుర్తించింది. భూముల సర్వేలు, ధరణి సమస్యలు, కుల ధ్రువీకరణ పత్రాలు, ఇతర ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రతిపాదనను త్వరలోనే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదించనున్నారు. తద్వారా పట్టణాల్లో పనుల భారం తగ్గి, సామాన్యులకు త్వరగా సేవలు అందుతాయి. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల వల్లే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే జోరు కొనసాగుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతిపక్ష నేత కేటీఆర్ పైన కూడా ఘాటు విమర్శలు చేశారు. వరుస ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని తిరస్కరిస్తున్నా.. మున్సిపల్ ఎన్నికల్లో గెలుస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. సొంత కుటుంబంలోని ఆడబిడ్డకు న్యాయం చేయలేని వారు, రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు.


## ఎంపీ హెచ్చరించినా పట్టించుకోరా
## రేవంత్ సర్కార్‌పై ఈటల ఫైర్



**హైదరాబాద్ :** తెలంగాణలో శాంతిభద్రతల పరిస్థితిపై విపక్షాలు, ప్రజాసంఘాల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా భూ మాఫియా గుండాల ఆగడాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని పలువురు నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏకశిల నగర్‌లో జరిగిన ఘోరమైన దాడి ఈ పరిస్థితికి అద్దం పడుతోందని విమర్శిస్తున్నారు. హైదరాబాద్ శివార్లలోని ఏకశిల నగర్‌లో భూ వివాదం నేపథ్యంలో రౌడీ మూకలు విచక్షణా రహితంగా కత్తులతో దాడికి తెగబడటం సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటుగా స్పందించారు. ఈ మేరకు ట్వీట్ చేసిన ఆయన.. ఏకశిలా నగర్ లో భూ మాఫియా సాగించిన దౌర్జన్యాన్ని ప్రస్తావి స్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సామాన్య ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించా యనడానికి ఏకశిలా నగర్ ఘటన ఒక పరాకాష్ట అని మండిపడ్డారు.'తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. భూ మాఫియా గుండాల ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయి. మాఫియా సాగించిన దౌర్జన్యాన్ని ప్రస్తావి స్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. సామాన్య ప్రజల రేవంత్ రెడ్డి ఏలుబడిలో భూ మాఫియా రౌడీలు బహిరంగంగా ప్రజల ప్రాణాలు తీయడానికి కత్తులతో విచక్షణా రహితంగా దాడులు చేస్తున్నా నిచ్చేస్టులై చూస్తున్న యంత్రాగం.. మాఫియాకు కొమ్ము కాస్తూ ప్రజల సైతం పణంగా పెడుతున్నారు. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారుల పనితీరుకు, చేతకాని తనానికి పరాకాష్ట ఏకశిలా నగర్లో జరిగిన దాడి.

# ఏపీ ప్రభుత్వం
# సరికొత్త నిర్ణయం

**అమరావతి, జనవరి11 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణంగా అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెడుతుంటాయి. గతంలో రైల్వేకి ప్రత్యేక బడ్జెట్ ఉండేది. ఇప్పుడు దాన్ని కూడా ఆర్థిక బడ్జెట్‌లో కలిపేశారు. ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్ మాత్రం మరో రంగానికి ప్రత్యేకంగా బడ్జెట్ ప్రవేశపెట్టే ఆలోచన చేస్తుంది. ఇకపై ప్రతి ఏటా నీటి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించుకుంది. రాష్ట్రం ప్రభుత్వం తొలిసారి నీటి నిర్వహణకు గాను నీటి బడ్జెట్‌ను రూపొందించనుంది. 2026-27 నీటి సంవత్సరానికి గాను, జలవనరుల శాఖ ఈ బడ్జెట్‌ను సిద్ధం చేసింది. ఈ బడ్జెట్ ప్రకారం 2026-27 నీటి సంవత్సరానికి (జూన్ 1 నుంచి మే 31 వరకు) రాష్ట్రానికి 1,565 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని అంచనా వేయగా, ఏడాది పాటు రాష్ట్రానికి పలు రంగాలకు సంబంధించి 1,490 టీఎంసీలు వినియోగిస్తారని తేల్చారు. దీంతో 75 టీఎంసీల నీటి మిగులు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ నీటి బడ్జెట్ ద్వారా రాష్ట్రంలో నీటి వనరుల వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సాధారణంగా నీటి లభ్యతను లెక్కించడానికి.. గత సంవత్సరాల నీటి సరఫరా తీరును ఆధారంగా చేసుకుంటారు. జిల్లాల్లో నీటి అభివృద్ధి మండలి సమావేశాల్లో, తుంగభద్ర వంటి బోర్డుల్లో ముందుగానే నీటి అంచనాలను లెక్కిస్తారు. వాతావరణ అంచనాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఈ పద్ధతిలో లెక్కించినప్పుడు, రాష్ట్రంలోని నదుల ద్వారా వచ్చే నీటి సంవత్సరంలో రాష్ట్రానికి 1,565 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని అంచనా వేశారు.



## ఇంకా మూడేళ్ల అధికారం ఉంది
## ఇప్పటికైనా మంచి పనులు చెయ్



**హైదరాబాద్ :** బండ్లగూడ మాజీ మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లు తెలంగాణపై ఇష్టంతో పనిచేశామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. 2014కు ముందు కరెంటు పరిస్థితి ఎలా ఉండేది.. కేసీఆర్ వచ్చాక ఎలా మారిందో గుర్తుతెచ్చుకోవాలని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కరెంట్ సమస్యలు పరిష్కరించి.. అందరికీ నాణ్యమైన విద్యుత్ అందజేశారని గుర్తుచేశారు. ప్రతి గ్రామంలో వైకుంఠ ధామాలు, పార్కులు కట్టుకున్నామని పేర్కొన్నారు. మన రాష్ట్రం, మన ప్రజల కోసం పనిచేశామనిచెప్పారు. కరోనా సమయంలో కూడా 40 లింక్ రోడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని కేసీఆర్ వినియోగించుకున్నారని అన్నారు. ప్రజలకు అలివికాని హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించారని అన్నారు. కేసీఆర్ ప్రజలకు మంచి చేశారు కాబట్టే ఆయన్ను ప్రజలు మరిచిపోలేకపోతున్నారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ చేసిన అభివృద్ధితో భూముల ధరలు పెరిగాయని అన్నారు. అప్పట్లో రూ.5లక్షలు ఉన్న భూమి.. 30 నుంచి 50 లక్షలకు పెరిగిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ స్తంభించిందని పేర్కొన్నారు. రెండేళ్లలో రియల్ ఎస్టేట్‌ను తొక్కిపెట్టాడని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో భూముల రేట్లు తగ్గాయని అన్నారు. కళ్ల ముందటే ప్రజల ఆస్తి కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆస్తులు, బంగారం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రజలు మోసగాళ్లనే నమ్ముతారని రేవంత్ ఆరోజే చెప్పాడని అన్నారు. ప్రజలకు అలివికాని హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల ముందు అరచేతిలో వైకుంఠం చూపించారని అన్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# సికింద్రాబాద్ చరిత్రను చెరిపివేయడం మానుకోవాలి రేవంత్‌కు దాసోజు శ్రవణ్ హితవు



**సికింద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ విమర్శించారు. ఇష్టానుసారంగా హైదరాబాద్ కార్పొరేషన్‌ను డీలిమిటేషన్ చేశారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి గుత్తేదారులా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎవరితో చర్చించకుండా వార్డుల పునర్విభజన చేశారని విమర్శించారు. తెలంగాణను సర్వనాశనం చేయడానికి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నాడని పేర్కొన్నారు. జై సంవిధాన్ అంటూ రాహుల్ గాంధీ దేశమంతా తిరుగుతున్నాడని విమర్శించారు.సికింద్రాబాద్‌లోని బాలంరాయిలీ ప్యాలెస్‌లో లష్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో దాసోజు శ్రవణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భౌగోళిక సమానత్వం కొనసాగిస్తూ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌తో ఈ వార్డులు పునర్విభజించారని తెలిపారు. మేయర్, కమిషనర్, నేతలు, కార్పొరేటర్లు, అధికారులకు ఏ మాత్రం సమాచారం లేకుండా డీలిమిటేషన్ జరిగిందని అన్నారు. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక కూడా బయటపెట్టలేదని అన్నారు.తలసాని శ్రీనివాస్ యాదవ్ లాంటి గొప్ప నాయకుడు మనతో ఉన్నారని దాసోజు శ్రవణ్ అన్నారు. రేవంత్ రెడ్డి చేస్తున్న సాంస్కృతిక విధ్వంసాన్ని తిప్పికొడదామని పిలుపునిచ్చారు. ఔరంగజేబుకే సాధ్యం కానిది.. రేవంత్ రెడ్డికి సాధ్యమవుతుందా అని వ్యా?ఖ్యానించారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ చరిత్రను చెరిపివేయడం మానుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి హితవు పలికారు.

# కాంగ్రెస్‌లో బయటపడ్డ విభేదాలు స్టేజిపైనే కొట్టుకున్న హస్తం నాయకులు



**పెద్దపల్లి, జనవరి 11:** పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ నాయకుల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. గోదావరిఖనిలో ఆదివారం జరిగిన ఇందిరమ్మ పట్టాల పంపిణీ సభలో ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య ఘర్షణ జరిగింది.గోదావరిఖనిలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. వీరు కార్యక్రమానికి హాజరై సభపై నుంచి కిందకు దిగిన అనంతరం ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య వేదికపైనే తోపులాట జరిగింది. ఇద్దరు నాయకుల మధ్య మొదలైన వాగ్వాదం ముదిరి ఘర్షణకు దిగింది. సభా వేదికపైనే ఒకరిపై ఒకరు పిడిగుద్దులు గుప్పించుకున్నారు. ఈ ఘటనతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్త వాతావరం నెలకొంది.గోదావరిఖనిలోని ఒకే డివిజన్‌కు చెందిన ఇద్దరు నాయకుల మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. అయితే ఆ గొడవలు ఈ సమావేశంలో బయపడినట్లు తెలుస్తోంది. ఈ ఘటన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరైన వేదికపై ఇలాంటి ప్రవర్తన ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. "ఇదేనా సభా మర్యాదలు..? ఇదేనా మంత్రులకు ఇచ్చే గౌరవం? స్థానిక ఎమ్మెల్యేకు ఇచ్చే విలువ ఇదేనా?" అంటూ పలువురు ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. జిల్లా మంత్రులు పాల్గొన్న సమావేశాల్లో నాయకులు క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. స్టేజీపై ఘర్షణకు దిగడం పార్టీకి ఎంత నష్టం చేస్తుందన్న అంశంపై కూడా చర్చ సాగుతోంది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఇంత జరిగినా, పలు సంఘటనలు పునరావృతమైనా, సదరు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నది ఇప్పటికీ అంతుచిక్కని ప్రశ్నగానే మిగిలింది. పార్టీ అధిష్టానం, జిల్లా నాయకత్వం ఈ వ్యవహారంపై ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

# 2.50 కోట్లు సైబర్ నెరగాల్లో వలలో జేడీ భార్య



**హైదరాబాద్:**సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ భార్య ఊర్మిళ సైబర్ మోసగాళ్ల చేతిలో తీవ్రమైన ఆర్థిక మోసానికి గురయ్యారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే భారీ లాభాలు వస్తాయని నమ్మబలికిన నేరగాళ్లు ఆమె నుంచి మొత్తం రూ. 2.58 కోట్లను దోచుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ వార్త బయటకు రావడంతో అందరూ షాక్‌కు గురవుతున్నారు. ఊర్మిళకు వాట్సాప్ ద్వారా మోసగాళ్లు ఒక సందేశం పంపి, తాము సూచించే మార్గంలో పెట్టుబడి పెడితే తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలు వస్తాయని వాగ్దానం చేశారు. తర్వాత ఆమెను 'స్టాక్ మార్కెట్ ప్రాఫిట్ గైడ్ ఎక్స్చేంజ్ 20' అనే వాట్సాప్ గ్రూప్‌లో చేర్చారు. ఈ గ్రూప్‌లో దినేష్ సింగ్ అనే వ్యక్తి 500 శాతం లాభం ఖాయమని చెబుతూ నమ్మకాన్ని పెంచేందుకు స్క్రీన్‌షాట్లు కూడా పంపాడు. అదే గ్రూపులో మరో మహిళ లాభాలు వచ్చాయంటూ నటించి మరింత నమ్మించింది. ఈ నమ్మకంతో ఊర్మిళ, ఆ నేరగాళ్లు సూచించినట్లు ఆపిల్ స్టోర్‌లో ఉన్నట్లు కనిపించే 'వీజఖ×జ్ జవీ' అనే నకిలీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఆ తరువాత డిసెంబర్ 24 నుంచి జనవరి 5 వరకు పలు బదిలీల రూపంలో మొత్తం రూ. 2.58 కోట్లను ఆ ముఠా చెప్పిన ఖాతాలకు పంపించారు. దీనిలో తన స్వంత బంగారం మాత్రమే కాకుండా భర్త లక్ష్మీనారాయణకు చెందిన బంగారాన్ని కూడా తాకట్టు పెట్టి తీసుకున్న డబ్బు ఉన్నట్లు తెలుస్తోంది.యాప్‌లో లాభాలు కనిపిస్తున్నప్పటికీ, డబ్బును వెనక్కి తీసుకునే అవకాశం లేకపోవడంతో తాను మోసపోయానని ఊర్మిళ గ్రహించి వెంటనే విజాగ్ సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించారు. పోలీసులు ఫిర్యాదు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా బాధితురాలు పంపిన డబ్బు మ్యూల్ అకౌంట్లకు మళ్లించబడినట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం ఆ ఖాతాలను ట్రేస్ చేస్తూ, నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# అధికార పార్టీతో చిల్లిగవ్వ లాభం లేదు


**హైదరాబాద్:** అధికార కాంగ్రెస్ పార్టీతో చిల్లిగవ్వ కూడా లాభం లేదని బీఆర్ఎస్ నాయకుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి విమర్శించారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి నేతలు గుడ్ బై చెబుతున్నారని అన్నారు. బండ్లగూడ మాజీ మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. గులాబీ కండువా కాప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆరే శ్రీరామరక్ష అని జనం బలంగా నమ్ముతున్నారని తెలిపారు. అందుకే బీఆర్ఎస్ రాజేంద్రనగర్‌కు తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. రాజేంద్ర నగర్‌కు మెట్రో రాకుండా చేశారని మండిపడ్డారు. బండ్లగూడ ప్రాంతాన్ని హైదరాబాద్ కార్పొరేషన్‌లో వేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని పేర్కొన్నారు. సైబరాబాద్‌కు మకుటం లాంటి ప్రాంతం మనది అని వ్యాఖ్యానించారు. సైబరాబాద్ నుంచి హైదరాబాద్‌కు పోదామా అని ప్రశ్నించారు. దీనికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మన పోరాటానికి ప్రభుత్వం దిగి రావాల్సిందేనని స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలను వెలికితీయడంలో దినపత్రికల పాత్ర కీలకం

## మెట్రో దినపత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండరను ఆవిష్కరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట)**

ప్రజా సమస్యలను వెలికితీయడంలో దినపత్రికల పాత్ర కీలకమని జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉంటూ నిజాలను నిర్భయంగా వార్తలు వ్రాసి రచనా శైలిని పెంపొందించుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో ఆదివారం మెట్రో దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఉయ్యాల నరసయ్యతో కలిసి 2026 మెట్రో దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గత 27 సంవత్సరాలుగా మెట్రో దినపత్రిక పాఠకుల ఆదర అభిమానాన్ని పొందడం హర్షణీయమన్నారు. ఇదే ఒరవడితో పత్రిక మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మెట్రో



దినపత్రిక పేద ప్రజల పక్షాన పని చేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆయుబ్ ఖాన్, మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్, లింగమంతుల దేవస్థానం చైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్,మాజీ ఎంపిటిసి రాపర్తి శ్రీనివాస్ గౌడ్,జేర్రిపోతుల సందీప్ గౌడ్, చింత వెంకన్న, మధుకర్ రెడ్డి, జర్నలిస్టులు బచ్చు పురుషోత్తం, తండు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగతో ఖాళీ అవుతున్న హైదరాబాద్

**హైదరాబాద్, జనవరి11:** సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు. భాగ్యనగరం పల్లె బాట పడుతుంది. ఈ ఏడాది కూడా అదే దృశ్యం పునరావృతమవుతోంది. నగరంలోని ప్రధాన బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. గడిచిన మూడు రోజుల్లోనే నగరం నుంచి సుమారు 30 లక్షల మందికి పైగా ప్రయాణికులు తమ స్వగ్రామాలకు తరలివెళ్లారు.బస్టాండ్ల వద్ద భారీ రద్దీ.భాగ్యనగరం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఇతర జిల్లాలకు వెళ్లే ప్రయాణికులతో ప్రధాన కూడళ్లు కిటకిటలాడుతున్నాయి. ప్రధాన కేంద్రాలైన దిల్‌సుక్ నగర్, ఉప్పల్, ఎల్బీనగర్, హయత్ నగర్, జేబీఎస్ బస్టాండ్లలో ప్రయాణికుల తాకిడి విపరీతంగా పెరిగింది. బస్టాండ్లు ప్రయాణికులతో నిండిపోయినప్పటికీ.. సమయానికి బస్సులు రాకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.బస్టాండ్లలో కిక్కిరిసిన ప్రయాణికులుస్వగ్రామాలకు వెళ్లేందుకు నగరవాసులు పెద్ద సంఖ్యలో బయలుదేరడంతో బస్టాండ్లన్నీ రద్దీగా మారాయి. టిక్కెట్లు దొరక్క, బస్సుల కోసం గంటల తరబడి వేచి చూస్తూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలతో వచ్చిన వారైతే.. మరిన్ని తీవ్ర అవస్థలు పడుతున్నారు.రైళ్లు, బస్సుల్లో 'నో వేకెన్సీ'ప్రయాణికుల డిమాండ్ భారీగా పెరగడంతో రేపటి వరకు



బస్సులు, రైళ్లలో అన్ని రిజర్వేషన్లు పూర్తిగా ఫుల్ అయ్యాయి. ఆన్‌లైన్, కౌంటర్ రిజర్వేషన్లు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి రద్దీ దృష్ట్యా ఆర్టీసీ, రైల్వే శాఖలు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నప్పటికీ, ప్రయాణికుల సంఖ్యకు అవి సరిపోవడం లేదు. రేపటి వరకు అన్ని ప్రధాన రైళ్లు, ఆర్టీసీ బస్సుల్లో రిజర్వేషన్లు పూర్తిగా నిండిపోయాయిసమయానికి రాని బస్సులు..సమయానికి బస్సులు రాకపోవడం ప్రయాణికుల సమస్యలను మరింత పెంచుతోంది. షెడ్యూల్ ప్రకారం బస్సులు నడవకపోవడంతో బస్టాండ్లలో గందరగోళం నెలకొంది. కొన్నిచోట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులను ప్రశ్నించారు.అదనపు బస్సులు ఏర్పాటు చేయాలి..ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో అదనపు బస్సులు నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రద్దీని నియంత్రించేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలని నగరవాసులు కోరుతున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ దోపిడీ..రిజర్వేషన్లు దొరక్కపోవడంతో చాలా మంది ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. దీన్నే అవకాశంగా తీసుకుని.. ప్రైవేట్ బస్సుల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రెట్టింపు ధరలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ వాహనాల్లో సీట్లు దొరకని ప్రయాణికులు చేసేదేమీ లేక ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. దీన్ని అదునుగా చేసుకున్న ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు.. సాధారణ చార్జీల కంటే మూడు రెట్లు అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు ప్రయాణికుల నుంచి రవాణా శాఖ అధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి.

# సంచలన నిర్ణయం తీసుకున్న పవన్ కళ్యాణ్ మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన పార్టీ


**హైదరాబాద్, జనవరి11:**తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల వేడితో రసవత్తరంగా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య సాగుతున్న త్రిముఖ పోరులోకి ఇప్పుడు జనసేన పార్టీ సంచలన ఎంట్రీ ఇచ్చింది. ఇటీవల ముగిసిన సర్పంచ్ ఎన్నికల ఫలితాల ఉత్సాహంతో పార్టీలన్నీ పురపాలక ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ.. పవన్ కల్యాణ్ నాయకత్వంలోని జనసేన ఒంటరిగా బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.తెలంగాణలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా జనసేన అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. గత ఎన్నికల్లో బీజేపీతో కలిసి సాగిన జనసేన.. ఈసారి త్వరలో తెలంగాణలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల్లో సొంతంగా పోటీ చేయాలని భావిస్తోంది. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు గాను బూత్ స్థాయి నుండి కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. జనవరి 10వ తేదీన విడుదల చేసిన ప్రకటనలో.. జనసైనికులు, వీరమహిళలు




ఎన్నికల ప్రచారానికి సమరోత్సాహంతో సిద్ధం కావాలని పార్టీ పిలుపునిచ్చింది. జనసేన పోటీ వల్ల ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో ఓట్లు చీలిపోయే అవకాశం ఉంది. ఇది అధికార కాంగ్రెస్ లేదా ప్రతిపక్ష బీజేపీ, విశ్లేషకులకు అంతుచిక్కని ప్రశ్నగా మారింది. మున్సిపల్ ఎన్నికలు పార్టీ గుర్తుపై జరుగుతాయి కాబట్టి.. ఇది ప్రతి పార్టీకి ప్రతిష్టాత్మకమైన అంశంగా చెప్పుకోవచ్చు. సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్.. అదే ఊపును కొనసాగించాలని భావిస్తోంది. ప్రభుత్వ పథకాలు, రుణమాఫీ వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పట్టణ ఓటర్లను ఆకట్టుకో వాలని చూస్తోంది. సర్పంచ్ ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచిన బీఆర్ఎస్, మున్సిపల్ ఎన్నికల ద్వారా తమ పట్టును మళ్ళీ నిరూపిం చుకోవాలని వ్యూహాలు రచిస్తోంది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిసర మున్సిపాలిటీలపై గులాబీ పార్టీ భారీ ఆశలు పెట్టుకుంది.

# బుర్కా ధరించిన అమ్మాయిని పార్టీ అధ్యక్షులు చేయండి

**హైదరాబాద్:** ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఇటీవల చేసిన వ్యాఖ్యల్లో, భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పిస్తుందని, భవిష్యత్తులో హిజాబ్ ధరించిన మహిళ కూడా భారత ప్రధాని అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్య దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది.ఈ వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మరియు బీజేపీ నేత బండి సంజయ్ ఘాటుగా స్పందిం చారు. హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని కావాలని చెప్పే ముందు, పార్టీ లోపలే మహిళలకు పదవులు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా బురా ధరించిన మహిళను అధ్యక్షురాలి గా నియమించే ధైర్యం ఒవైసీకి ఉందా అని ప్రశ్నించారు.ఇక ఇప్పటి వరక పార్టీ మహిళలకు ఎంత ప్రాధాన్యం ఇచ్చిందో వివరించాలని సవాల్ చేశారు. మీూా లేదా పీూ టికెట్లు ఎంతమంది ముస్లిం మహిళలకు ఇవ్వబడినాయో, నిర్ణయాధికార కమిటీల్లో వారి ప్రాతినిధ్యం ఎంత ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం నినాదాలతో



సాధికారత రాదని, ఆచరణలో కనిపించాలని విమర్శించారు. 2018లో పాతబస్తీలో బీజేపీ తరఫున నిలబెట్టిన ముస్లిం మహిళ అభ్యర్థి షాజాదీ సయ్యద్‌ను బెదిరించి ఓడించిందని బండి సంజయ్ ఆరోపించారు. ప్రస్తుతం ఆమె జాతీయ మైనారిటీల కమిషన్‌లో పనిచేస్తున్నారని గుర్తు చేశారు.బండి సంజయ్ తన వ్యాఖ్యల్లో బీజేపీ తీసుకున్న మహిళ సాధికారత చర్యలను హైలైట్ చేశారు. ట్రిపుల్ తలాక్ రద్దు, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, గృహాలు, సంక్షేమ పథకాలు ఇవన్నీ ముస్లిం మహిళలకు నిజమైన స్వేచ్ఛనిచ్చా యని చెప్పారు. చాలామంది ముస్లిం మహిళలు ప్రధాని మోదీని తమ సోదరుడిగా భావిస్తున్నా రని పేర్కొన్నారు.చివరిగా, మహిళలపై ఇళ్లలోనూ పార్టీ లోనూ ఆంక్షలు విధిస్తుందని బండి సంజయ్ విమర్శిం చారు. ఒవైసీ సాధికారత మాటలు వాస్తవానికి విరుద్ధ మని అన్నారు. అయితే ఒవైసీ చేసిన వ్యాఖ్యల సారాంశం రాజ్యాంగ సమానత్వం భారత దేశ ప్రత్యేకత, ఇక్కడ ప్రతి ఒక్కరికీ ప్రధాని అవకాశం ఉంది అనే అంశం స్పష్టమవుతుంది.

# ప్రజల్లో కేసీఆర్ రుణం తీర్చుకోవాలనే తపన

**సూర్యాపేట జిల్లా :** కాంగ్రెస్ పార్టీనే ప్రజల శత్రువు..అభివృద్ధి కావాలన్నా..అరాచకాలు కావాలన్నా.. మోసకారి కాంగ్రెస్‌ను ఓడించండి.. అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌కు మద్దతివ్వండి..ఇదే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సైనికుల స్లోగన్.. అని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి జగదీష్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014కు ముందు ఎట్లున్నదో.. ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలన అట్లనే ఉన్నది.. అరాచకాలు, కబ్జాలు, బెదిరింపులు, అక్రమ కేసులు పెరిగినయ్.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయింద్రు.. కాంగ్రెస్ గ్యారెంటీ



కార్డుల్లో హామీలు ఇంకెప్పుడు అమలు చేస్తారు.. మోసకారి కాంగ్రెస్‌ను ఓడగొట్టాలనే ప్రజలు కంకణ బద్దులై ఉన్నారు.. సంక్రాతి కంటే ముందే పట్టణాల్లో పండుగ వాతావరణం మొదలైంది.. కారు గుర్తు కనబడితే చాలు ఓటేసేందుకు అంతా సిద్ధమంటున్నారని చెప్పారు.చంద్రబాబును సంతృప్తి పరచడమే రేవంత్ లక్ష్యం.కేసీఆర్ రుణం తీర్చుకోవాలనే తపన ప్రజల్లో కనబడుతుంది.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మంచి ఫలితాలు వస్తాయి. చంద్రబాబు, రేవంత్‌వి చీకటి ఒప్పందాలు.. తమ రాజకీయ అవసరాల కొరకే అమ్ముడుపోతున్నాడు. కృష్ణా, గోదారి జలాలను ఆంధ్రకు దోచిపెడుతున్నరు.. బణకచర్ల పేరుమార్చి.. నల్లమల్ల సాగర్ అంటున్నారు. దానికి ఏ పేరు పెట్టినా జరిగేది తెలంగాణ నీళ్ల దోపిడే.. చంద్రబాబును సంతృప్తి పరచడమే రేవంత్ లక్ష్యం.. రాజకీయ అవసరాల కొరకే మన నీళ్లను దోచి పెడుతున్నారు.. మొదటి నుంచి కూడా తెలంగాణకు జాతీయ పార్టీలే శత్రువులు.. ఎట్టి పరిస్థితిలోనూ తెలంగాణ నీటి హక్కులను కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని లక్ష్యాలు సాధించాలి

**విజయవాడ, జనవరి11:** స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకుని.. తమ లక్ష్యాలను సాకారం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యూత్ మారథన్ నిర్వహించామని తెలిపారు. వివేకానంద ఏ విలువల కోసం జీవించారో.. అంతా వాటిని ఆదర్శంగా తీసుకుని పాటించాలని మార్గనిర్దేశం చేశారు. ముఖ్యంగా యువత.. ఆయన చరిత్ర తెలుసుకొని ఆ విలువలను కొనసాగించాలని సూచించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పాశ్చాత్య దేశాల్లో ఆ రోజుల్లోనే ప్రదర్శించిన మహనీయుడు.. వివేకానంద అని ప్రశంసించారు మంత్రి సత్యకుమార్.యువత ఉక్కు సంకల్పంతో ముందుకు సాగాలి.బీజేవైఎం ఆధ్వర్యంలో ఆదివారం రాఘవయ్య పార్క్ నుంచి నిర్వహించిన యూత్ మారథన్ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ మారథన్‌లో యువత కాషాయ రంగు షర్టులు ధరించారు. వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రసంగించారు. మన జాతి నిర్మాణంలో యువత పోషించాల్సిన



పాత్ర గురించి వివేకానంద అనేక సందర్భాల్లో చెప్పేవారని తెలిపారు. యువత ఉక్కు సంకల్పంతో ముందుకు వెళ్తూ.. దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించే వారని చెప్పుకొచ్చారు. యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యాన్ని సాకారం చేసుకునే దిశగా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు మంత్రి సత్య కుమార్.యువత కీలకం.ఎలాంటి అడ్డంకులు వచ్చినా.. వెనకడుగు వేయకుండా ముందుకు సాగాలని వివేకానంద చెప్పేవారని మంత్రి సత్య కుమార్ ప్రస్తావించారు. దేశ నిర్మాణం, జాతి నిర్మాణం చేయాలంటే యువత కీలకంగా వ్యవహరించాలని దిశనిర్దేశం చేశారు. అందుకు అణుగుణంగానే నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని అంశాల్లో యువతను భాగస్వామ్యం చేసేలా చర్యలు చేపట్టాయని వివరించారు. నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక యువతకు పెద్దపీట వేస్తూ, అన్ని రంగాల్లో వారిని ప్రోత్సహిస్తూ రాణించేలా సహకారం అందిస్తున్నారని కొనియాడారు. యువతలో ఉన్న మేథోశక్తిని బయటకు తీస్తూ వారికి మంచి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రపంచ దేశాల్లో మన యువత ముందుండేలా కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోందని వెల్లడించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

## మత ప్రచారాలను ప్రోత్సహిస్తున్నారు



**సత్యసాయి జిల్లా, జనవరి11:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీపై కుట్రలకు జగన్ అండ్ కో తెరదీశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ హయాంలో మత ప్రచారాలను ప్రోత్సహించారని ధ్వజమెత్తారు. కదిరిలో ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మీడియాతో మాట్లాడారు.కుట్ర చేస్తున్నారు.హిందూ ధార్మిక సంస్థలపై.. జగన్ అండ్ కో దాడికి కుట్ర చేస్తూ అలజడికి పాల్పడుతున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆరోపించారు. తిరుమలకు వాళ్లే బండిలో వెళ్లి అక్కడ మద్యం సీసాలు పెడతారని.. చివరకు వారే అల్లరి చేస్తారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో, దేశంలో హిందుత్వాన్ని అణగదొక్కాలని జగన్ కుట్ర చేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. సమాజంలో ఉన్న అన్నివర్గాల ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన, ధోరణి కూటమి ప్రభుత్వానిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# చదువు అంటే ఎలా సంపాదించాలో కాదు, ఎలా జీవించాలో నేర్పించేది : మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్

**కాకినాడ జిల్లా:** చదువు అంటే కేవలం పుస్తకాలు, పరీక్షలే కాదని, మంచి నిర్ణయాలు తీసుకునే శక్తి, నిత్య జీవితంలో ఎదుర‍య్యే సవాళ్లను అధిగమించే శక్తి అని మార్గదర్శి చిట్ ఫండ్స్ ఎండీ శైలజా కిరణ్ అన్నారు. సమాజంలో అనేక రుగ్మతల పరిష్కారానికి పునాది వేసి సంపూర్ణంగా జీవించేందుకు విద్య దోహదం చేస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్?లోని కాకినాడ జిల్లా పెద్దాపురంలోని శ్రీ ప్రకాశ్ పాఠశాల 18వ వార్షికోత్సవ వేడుకల్లో శైలజా కిరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిధ అంశాలపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.చదువు అంటే ఎలా సంపాదించాలో కాదు, ఎలా జీవించాలో నేర్పించేది : మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ ఈ సందర్భంగా శైలజా కిరణ్ మాట్లాడారు. “చదువు మనం ఎలా జీవించాలో నేర్పుతుంది. ఎలా సంపాదించాలో కాదు. పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి బాధ్యత. ‘సేవ్ వాటర్–సేవ్ లైఫ్’ అనే మనందరం నినాదాలిస్తుంటాం. అది మాటలకే పరిమితం కాకూడదు. నీళ్లు లేకుండా ఒక్క రోజును ఊహించుకోండి. ఆహారం లేకుంటే జీవితమే ఉండదు. అందుకే ప్రతి చుక్క నీరూ చాలా ముఖ్యం. మీరు (విద్యార్థులు) వచ్చేటప్పుడు ఇల్లు, వీధుల్లో నీళ్ల లీకేజీని చూస్తూనే ఉంటారు. ఎంతమంది దాని గురించి బాధపడ్డారు. ఇది రోజూ జరిగేదే అని మనం భావిస్తాం. కానీ మీలో ప్రతి ఒక్కరూ కుళాయిలు ఆపేస్తే, ఏటా వేల లీటర్ల నీళ్లు ఆదా చేయవచ్చు. ఇలాంటి చిన్న చిన్న




చర్యలు ఎక్కువ మంది చేస్తే అవే పెద్ద ప్రభావాన్ని చూపుతాయి. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత.” అని తెలిపారు.ప్రతి ఒక్కరూ కనీసం 100 మొక్కలు నాటాలి : ప్లాస్టిక్ ప్రమాదకర శత్రువు. భూమిలో, సముద్రంలో వందల ఏళ్లు ఉంటూ పర్యావరణాన్ని నాశనం చేస్తుందని శైలజా కిరణ్ అన్నారు. చెట్లు, ప్రకృతి సహజ సిద్ధమైన బహుమతులని, వాటిని కాపాడుకునే బాధ్యత మనదే అని వెల్లడించారు. ఇవాళ ఒక మొక్క నాటితే అది దశాబ్దాల పాటు ప్రయోజనాలు అందిస్తుందన్నారు. విద్యార్థులు ఒక్కొక్కరూ జీవిత కాలంలో కనీసం 100 చెట్లు నాటాలని పిలుపునిచ్చారు. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం 100 మొక్కలు నాటాలని సూచించారు. ఫోన్లు, కంప్యూటర్లు, ఇంటర్నెట్ వంటి సాంకేతికతను విజ్ఞాన అంశాల అధ్యయనానికి ఉపయోగిస్తే మేలన్నారు.“బడి అంటే తరగతి గదులతో కూడిన భవనం మాత్రమే కాదు, విద్యార్థులు కలలు కనే ప్రాంగణం. చదువు అంటే ఎలా సంపాదించాలో కాదు, ఎలా జీవించాలో నేర్పించేది. నిత్య జీవనంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే శక్తి చదువు ఇస్తుంది. ‘సేవ్ వాటర్ సేవ్ లైవ్స్’ అనేది నినాదం కాదు. మన సామాజిక బాధ్యత. నీళ్లు లేకపోతే ఎంత భయంకరంగా ఉంటుందో ఊహించాలి. మీ చుట్టుపక్కల కుళాయిలు, ఇళ్ల వద్ద నీటి వృథ జరుగుతుంటే నివారించండి. ఇలాంటి చిన్న చిన్న చర్యల వల్ల పెద్ద ప్రభావం ఉంటుంది.” – శైలజా కిరణ్, మార్గదర్శి చిట్ ఫండ్స్? ఎండీవిలువలకు కట్టుబడిన వ్యక్తి రామోజీరావు: రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్ రామోజీరావు విలువలు, సంస్కృతి, అనుబంధానికి ప్రాధాన్యం ఇచ్చేవారని శైలజా కిరణ్ చెప్పారు. విలువల గురించి పుస్తకాలు చెప్పవని, పెద్దలను గౌరవించి, వారి అనుభవ పాఠాల సారం గ్రహించి నేర్చుకోవచ్చన్నారు. తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, సైనికులు, రైతులు, పారిశుద్ధ్య కార్మికులను గౌరవించాలని శైలజా కిరణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీప్రకాశ్? ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ కె.కేశవరావు, శ్రీ ప్రకాశ్? సినర్జీ స్కూల్ డైరెక్టర్ సీహెచ్ విజయప్రకాశ్, సీహెచ్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలుకు హైకోర్టు బెంచ్ రావడం ఖాయం

**కర్నూలు, జనవరి 11:** కర్నూలుకు హైకోర్టు బెంచ్ రావడం ఖాయమని ఏపీ పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో కలిసి చర్చిస్తున్నామన్నారు. ఈ హైకోర్టు బెంచ్‌ను ఏ, బీ, సీ క్యాంపుల్లో ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. హైకోర్టు బెంచ్‌తోపాటు కలెక్టరేట్ భవనం కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఆదివారం కర్నూలులో



అడ్వకేట్లు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పవిత్ర పుణ్య క్షేత్రమైన తిరుమలపై చిల్లర చేష్టలు ఇకనైనా ఆపాలంటూ వైసీపీ నేతలకు మంత్రి టీజీ భరత్ హితవు పలికారు. తమ ప్రభుత్వంపై బురదజల్లేందుకు వైసీపీ ఆడిన మద్యం బాటిల్స్ నాటకం బయటపడిందని మండిపడ్డారు. టెక్నాలజీ వినియోగించి.. ఈ బండారం బయటపెట్టామని మంత్రి వివరించారు. ఇలా దొరికిపోతామని వైసీపీ నేతలు ఊహించి ఉండరన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో 11 సీట్లు వచ్చినా వైసీపీ నేతలు మారడం లేదంటూ మంత్రి టీజీ భరత్ అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు దగ్గర అవ్వాలనే ఆలోచన వారికి లేదన్నారు. ఇలాంటి తప్పుడు పనులను తమ ప్రభుత్వం ఏ మాత్రం సహించబోదని కుండబద్దలు కొట్టారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు తమ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ యలమంచి బాలాజీ, ప్రభుత్వ న్యాయవాదులు(పీపీలు), న్యాయవాదులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దురుద్దేశంతోనే అమరావతిపై జగన్ వ్యాఖ్యలు

**అమరావతి, జనవరి11:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు వ్యగ్యాస్త్రాలు సంధించారు. రాజధాని అమరావతిపై జగన్ అసంబద్ధ ప్రకటనలతో ప్రజల్లో నవ్వులపాల వుతున్నారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగంలో ‘క్యాపిటల్ల అనే పదమే లేదని ఆయన చెప్పడం, రాజ్యాంగంపై ఆయనకు ఉన్న అవగాహన రాహిత్యానికి నిదర్శనమని సెటైర్లు గుప్పించారు. ప్రతిపక్షంలో అమరావతి రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాలు అవసరమన్న జగన్, ముఖ్యమంత్రిగా మూడు రాజధానుల సిద్ధాంతాన్ని తెచ్చారని ప్రస్తావించారు.మూడు వేర్వేరు మాటలు.అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో ఆదివారం యనమల రామకృష్ణుడు మీడియాతో మాట్లాడారు. తాజాగా అమరావతి నదీ తీరంలో ఉండకూడదంటూ ఒకే అంశంపై మూడు వేర్వేరు సందర్భాల్లో మూడు వేర్వేరు మాటలు చెప్పటం అతని గందరగోళతనాన్ని ప్రతిబింబిస్తోందని ఎద్దేవా చేశారు. ప్రపంచంలోని అనేక జాతీయ రాజధానులు, ప్రధాన నగరాలు నదీ తీరాలపైనే అభివృద్ధి చెందాయని తెలిపారు. నీటి వనరులు,



వాణిజ్యం, రవాణా వంటి కీలక అవసరాల కారణంగా నదీ పరివాహక ప్రాంతాల్లోనే రాజధానులు ఏర్పడ్డాయని వెల్లడించారు. డాన్యూబ్ నది ఆస్ట్రియా రాజధాని వియన్నా, స్లోవేకియా రాజధాని బ్రాటిస్లావా, హంగేరీ రాజధాని బుడాపెస్ట్, సెర్బియా రాజధాని బెల్‌గ్రేడ్ నాలుగు రాజధానుల ద్వారా ప్రవహించడం ప్రపంచ ప్రసిద్ధ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు.జగన్ లక్ష్యమిదే..నైలునదిపై కైరో, థేమ్స్‌పై లండన్, సైన్‌పై పారిస్, పోటోమాక్‌పై వాషింగ్టన్ డీసీ వంటి రాజధానులు ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి చెంద కూడదనేది జగన్ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పెట్టుబడులు, నిధులు రాష్ట్రానికి రాకూడదన్నదే ఆయన లక్ష్యంగా తెలుస్తోందని విమర్శించారు. అమరావతిలో అభివృద్ధి జరిగితే ఏపీ వ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని వివరించారు. ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, సమగ్ర అభివృద్ధికి బలమైన ఎకోసిస్టమ్ ఏర్పడుతుందని.. ఇది జగన్‌కు ఇష్టం లేకపోవడం దురదృష్టకరమని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.

## నెల్లూరు ఓఆర్‌ఆర్‌పై మంత్రి నారాయణ క్లారిటీ

**నెల్లూరు, జనవరి11:** నెల్లూరు అవుటర్ రింగ్ రోడ్డుపై ఏపీ మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు. అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది నుడా చైర్మన్ ఉద్దేశమని.. ఆయన ఆలోచన మంచిదేనని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నెల్లూరుకు అవుటర్ రింగ్ రోడ్డు అవసరం లేదని చెప్పుకొచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించటమే ఎన్డీయే ప్రభుత్వ ప్రధాన అజెండా అని వ్యాఖ్యానించారు. ఆదివారం) నెల్లూరు



జిల్లాలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు మంత్రి నారాయణ.ట్రాఫిక్ ఇబ్బందులు ఉండేవి.గతంలో ట్రంక్ రోడ్ మీదుగా హైవే వెళ్లేదని.. రోడ్డును రెండుగా డివైడ్ చేసేదని.. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఉండేవని తెలిపారు. మినీ బైపాస్ ఏర్పాటు చేసిన తర్వాత ట్రంక్ రోడ్‌లో ట్రాఫిక్ తగ్గిందని చెప్పుకొచ్చారు. నాలుగు లైన్ల బైపాస్‌ను ఆరులైన్లుగా చేస్తున్నారని వివరించారు. రూరల్, సిటీలో హైవేపై రెండు అండర్ పాసులు రాబోతున్నాయని వెల్లడించారు. అవుటర్ రింగ్ రోడ్డుకి రూ.2 వేల కోట్లకు పైగా నిధులు కావాలని సూచించారు. రోడ్ డిజైన్, భూ సమీకరణకు ఎక్కువ నిధులు కావాలని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక స్థితిలో అంత కేటాయించే పరి స్థితి లేదని తెలిపారు. తమ ప్రభుత్వ అజెండాలో ప్రస్తుతం అవుటర్ రింగ్ రోడ్డు లేదని ప్రస్తావిం చారు. జనాభా పెరిగి ఇబ్బందులు వస్తే ఓఆర్‌ఆర్ ఆలోచిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ఇదేం తీరు వైఎస్ జగన్‌కు బీవీ రాఘవులు హితవు

**విజయవాడ, జనవరి 11:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అంశంపై వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు, వివాదాలు అనవసరమని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు, సీనియర్ నేత బి.వి.రాఘవులు హితవుపలికారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 15 ఏళ్లు అవుతున్నా ఇంకా రాజధాని అంశంపై వివాదాలు లేవనెత్తడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. దీనికి సంబంధించి రాఘవులు కీలక వ్యాఖ్యలు చేశారు.అమరావతిని రాజధానిగా అందరూ(పార్టీలు, ప్రజలు) అంగీ కరించారని.. ఇప్పుడు మళ్లీ వివాదం చేయడం అనవసరమని రాఘవులు అన్నారు. జగన్ మొదట్లో అమరావతిని రాజధానిగా అంగీకరించిన విషయాన్ని ఈయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. జగన్ ఇకనైనా తన తీరు



మార్చుకోవాలని రాఘవులు సూచించారు. కృష్ణానది తీర ప్రాంతంలో అమరావతి ఉందా, లేదా? అనే చర్చకు ఇప్పుడు అర్థం లేదని.. రాజధాని నిర్మాణ పనుల్లో లోపాలు, అవినీతి ఉంటే వాటిని ప్రశ్నించాలని హితవుపలికారు. రాజధానిని అంగీకరించి, త్వరగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం, కేంద్రంపైనా ఒత్తిడి తెచ్చేలా సహకరించాలని రాఘవులు సూచించారు.అటు, రాయలసీమ ఎత్తిపోతల పథకం, పోలవరం వంటి అంశాల గురించి చంద్రబాబుపై జగన్ చేస్తున్న వ్యాఖ్యలను కూడా రాఘవులు విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చెప్పిన వెలిగొండ, హంద్రీ నీవా, గాలేరు ప్రాజెక్టులు ఇంకా పూర్తికాలేదని, ఇలాంటి సమయంలో లేని ప్రాజెక్టుల గురించి అనవసర రాద్ధాంతం చేసి ప్రజలకు అన్యాయం చేయవద్దని ఆయన అన్నారు. పేరుతో వైఫల్యాలు ఎత్తిచూపడం సరికాదని జగన్ కు బి.వి.రాఘవులు సూచించారు.

## ఇస్రో మరో ప్రయోగం పీఎస్ఎల్వీ సీ62 లాంచ్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం

**శ్రీహరికోట (ఉమ్మడి నెల్లూరు జిల్లా):** ఉమ్మడి నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లో ప్రతిష్టాత్మక రాకెట్ ప్రయోగానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పీఎస్ఎల్వీ--సీ62 రాకెట్ ప్రయోగానికి సంబంధించి మధ్యాహ్నం 12:17 గంటలకు కౌంట్‌డౌన్ ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 22 గంటల పాటు కౌంట్‌డౌన్ కొనసాగనుంది. నింగిలోకి శాటిలైట్.ఇస్రో శాస్త్రవేత్తలు పీఎస్



ఎల్వీ--సీ62 రాకెట్ ద్వారా జూూ చీ1 శాటిలైట్‌ను అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ ప్రయోగం ద్వారా 8 విదేశీ, 7 స్వదేశీ ఉపగ్రహాలను ఒకేసారి కక్ష్యలోకి పంపనున్నారు. ఈ ప్రయోగం భారత అంతరిక్ష పరిశోధనలో మరో కీలక మైలురాయిగా నిలవనుంది.‘అన్వేషణ్ణగా నామకరణం.శాటిలైట్‌కు ఇస్రో శాస్త్రవేత్తలు ‘అన్వేషణ్ణ అనే నామకరణం చేశారు. ఈ శాటిలైట్ భూపరిశీలనలో అత్యాధునిక సాంకేతికతతో పనిచేయనుంది.దేశ రక్షణ, విపత్తుల నిర్వహణే కీలకం..ఈ ఉపగ్రహం ద్వారా భూపరిశీలన దేశ రక్షణ రంగానికి అవసరమైన సమాచారం, వాతావరణ మార్పుల అధ్యయనం, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలు అందించడంలో కీలక పాత్ర పోషించనుంది. ముఖ్యంగా విపత్తుల సమయంలో సమాచారం వేగంగా అందించడం ద్వారా ప్రాణ నష్టాన్ని తగ్గించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.జనవరి 12న రాకెట్ ప్రయోగంఇస్రో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, జనవరి 12 ఉదయం 10:17 గంటలకు పీఎస్ఎల్వీ--సీ62 రాకెట్ షార్‌లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ ప్రయోగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలు వీక్షించనున్నారు.షార్‌లో కట్టుదిట్టమైన భద్రత..రాకెట్ ప్రయోగం నేపథ్యంలో షార్ పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలు ప్రతి దశనూ జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. పీఎస్ఎల్వీ--సీ62 ద్వా చీ1 (అన్వేషన్) శాటిలైట్ ప్రయోగం భారత అంతరిక్ష రంగానికి మరో గర్వకారణంగా నిలవనుంది.

# వైఎస్ జగన్ వ్యాఖ్యలపై అమరావతి రైతుల మండిపాటు

**అమరావతి :** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాజధాని అమరావతిపై చేసిన వ్యాఖ్యల పట్ల మందడం రైతు సంక్షేమ సంఘం సభ్యులుఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రెండు రోజుల క్రితం జగన్ అమరావతిని నదీ తీరాన నిర్మిస్తున్నారని చేసిన ఆరోపణలు అవగాహన రాహిత్యమని పేర్కొన్నారు.గత పాలనను వైఎస్ జగన్ ఎక్కడి నుంచి పాలించారని, అసెంబ్లీని ఎక్కడి నుంచి నడిపించారని, మీ, ఇళ్లు, పార్టీ ఆఫీస్ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ప్రతిపక్షనేత హోదా లేని జగన్‌కు అమరావతిపై మాట్లాడే అర్హత లేదని ఆరోపించారు. అమరావతి పేరు ఎత్తితేనే కోపగించే జగన్‌కు ఇక్కడ ఉండే అర్హత లేదని, పక్కరాష్ట్రాల్లోకి వెళ్లి బతుకాలని సూచించారు.5 సంవత్సరాల పాటు అమరావతి రైతులు



ఉద్యమం చేస్తే పరదాలు కట్టుకుని వెళ్లిన జగన్ కపట ప్రేమను ఒలకబోస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీకి 11 సీట్లు ఇచ్చినా ఇంకా బుద్ధి రాలేదని, ఇంకా అమరావతి రైతులను బెదిరించే ప్రయత్నాలు సాగబోవని స్పష్టం చేశారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే ఎవరూ కూడా సహించరని అన్నారు.నది ప్రవాహం అంటే తెలుసా అని జగన్‌ను ప్రశ్నించారు. ఎన్నో దేశాల రాజధానులు నది పరివాహక ప్రాంతాల్లో ఉన్నాయని తెలిపారు. అమరావతిపై వ్యతిరేక ప్రచారం మానుకోకపోతే పులివెందులకెళ్లి జగన్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని హెచ్చరించారు. చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం జగన్‌ను శిక్షిం చకపోతే ప్రభుత్వం తప్పు చేసినట్లువుతుందని వెల్లడించారు..

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# కేంద్రం వార్నింగ్‌తో దిగొచ్చిన మస్క్- తప్పు ఒప్పుకున్న 'ఎక్స్'- 600 ఖాతాలు తొలగింపు




**న్యూ ఢిల్లీ :**సోషల్ మీడియా వేదికలో అసభ్యకరమైన, అశ్లీల కంటెంట్‌ను తొలగించాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో 'ఎక్స్' దిద్దుబా టు చర్యలు చేపట్టింది. తన ప్లాట్‌ఫామ్‌లో జరిగిన తప్పులను బాహాటంగా అంగీకరించింది. ఎలాన్ మస్క్‌కు చెందిన ఈ సంస్థ, తన ఏఐ టూల్ 'గ్రోక్' ద్వారా సృష్టిస్తున్న అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌పై చర్యలు తీసుకుంది. భారత ప్రభుత్వం సీరియస్ వార్నింగ్ ఇచ్చిన వెంటనే రంగంలోకి దిగిన 'ఎక్స్', ఏకంగా 3,500 అశ్లీల పోస్టులను బ్లాక్ చేసింది. అంతేకాదు, ఇలాంటి వక్రబుద్ధి కలిగిన పనులు చేసిన 600 మంది యూజర్ల ఖాతాలను శాశ్వతంగా డిలీట్ చేసింది. భారత చట్టాలకు లోబడి పనిచేస్తామని, ఇకపై ఇలాంటివి జరగకుండా చూసుకుంటామని కేంద్రానికి లిఖితపూర్వక హామీ ఇచ్చింది.అసలు గొడవ ఏంటి?కొద్ది రోజులుగా 'ఎక్స్' వేదికగా ఒక ఆందోళనకరమైన ధోరణి మొదలైంది. మస్క్ తీసుకొచ్చిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ 'గ్రోక్'ను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. మహిళల సాధారణ ఫొటోలను తీసుకుని, వాటిని అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తున్నారు. గ్రోక్ సాయంతో నగ్న చిత్రాలను సృష్టిస్తున్నారు. ఈ చిత్రాలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. దీనిపై మహిళా లోకం భగ్గుమంది. ఇది మహిళల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని ఆందోళన వ్యక్తమైంది.కేంద్రం కొరడా, 72 గంటల గడువువిషయం గమనించిన కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. గత వారం 'ఎక్స్' ఇండియా చీఫ్ కంప్లైయన్స్ ఆఫీసర్‌కు నోటీసులు పంపింది. "మీ ప్లాట్‌ఫామ్‌లో అశ్లీలత పెరిగిపోతోంది. ఏఐని వాడి నగ్న చిత్రాలు సృష్టిస్తున్నారు. వెంటనే దీనిని అడ్డుకోవాలి. మీరు తీసుకున్న చర్యలేంటో మాకు నివేదిక ఇవ్వాలి. దీనికి మీకు ఇస్తున్న సమయం కేవలం 72 గంటలు" అని కేంద్రం డెడ్‌లైన్ విధించింది. చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను హోస్ట్ చేసినా, షేర్ చేసినా ఊరుకోబోమని హెచ్చరించింది.

# అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ ఎమ్మెల్యే అరెస్ట్



**కేరళ :** కేరళలో అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ బహిష్కృత ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కుటత్తిల్ అరెస్ట్ అయ్యాడు. ఆదివారం తెల్లవారుజామున పాలక్కాడ్‌లోని కేపీఎం రీజెన్సీ హొటల్ నుంచి అతణ్ని అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు. త్వరలో రాహుల్‌ను మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామని తెలిపారు. ప్రస్తుతం.. కెనడాలో పనిచేస్తున్న పతనంతిట్టకు చెందిన ఓ యువతి.. మామ్‌కుటత్తిల్‌పై మూడో అత్యాచార ఫిర్యాదు చేసిన అనంతరం పోలీసులు ఈ చర్యలకు ఉపక్రమించారు.రాహుల్ మామ్‌కుటత్తిల్ తమను లైంగికంగా వేధిస్తున్నాడంటూ గతంలో ఓ నటి సహా మరో యువతి అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ ఎమ్మెల్యేపై అత్యాచార సంబంధిత కేసులు నమోదయ్యాయి. ఆ కేసులపై మామ్‌కుటత్తిల్ ముందస్తు బెయిల్ పొందారు. అయితే.. తాజాగా మరో యువతి కూడా అతడు తనపై అత్యాచారం చేశాడని ఆరోపిస్తూ పోలీసులను ఆశ్రయించింది. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి మానసికంగా, ఒగా వేధించాడని ఆరోపించింది. అంతేకాకుండా.. తన గర్భాన్ని తొలగించుకోవాలని బెదిరించాడని కూడా ఆమె పేర్కొంది. రాజకీయంగా అతడికి పలుకుబడి ఉండటంతో ఇన్నాళ్లు పోలీసులకు ఫిర్యాదు చేయలేకపోయానని ఆమె వాపోయింది. అయితే.. ఆ ఎమ్మెల్యేపై అత్యాచార కేసులు నమోదయ్యాయని తెలియడంతో.. తానూ ఫిర్యాదు చేసినట్టు స్పష్టం చేసిందామె. దీంతో పరారీలో ఉన్న బహిష్కృత ఎమ్మెల్యే( మామ్‌కుటత్తిల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# గాలి నాణ్యత'ను కేంద్రం గాలికొదిలేసింది దేశవ్యాప్త సమస్యపై సరైన స్పందన లేదు



**న్యూ ఢిల్లీ :**గాలి నాణ్యత అనేది దేశవ్యాప్త సమస్య అని, దానిపై కేంద్ర ప్రభుత్వ స్పందన ఏ మాత్రం ప్రభావవంతంగా లేదని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో గాలి నాణ్యత సమస్యాత్మకంగానే ఉందని, దీనిపై సర్కారు సరిగ్గా స్పందించడం లేదని విమర్శించారు. గాలి నాణ్యతను గాడిన పెట్టేందుకు 'జాతీయ స్వచ్ఛ గాలి కార్యక్రమం' (ఎన్‌సీఏపీ) ద్వారా పకడ్బందీగా సంస్కరణలను అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఈమేరకు మాజీ పర్యావరణ శాఖ మంత్రి, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'నేషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం'ను కేంద్ర ప్రభుత్వం 'నోషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం'గా మార్చిందని ఆయన మండిపడ్డారు. 'నేషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం'ను ఊహాజనిత అంశంగా మోదీ సర్కారు మిగిల్చిందన్నారు. దాని అమలుపై అస్సలు ఫోకస్ పెట్టలేదన్నారు.

# ముంబై మూతపడటానికి పది నిమిషాలు చాలు



**ముంబై:** మహారాష్ట్ర రాజకీయాల్లో శక్తివంతమైన కుటుంబాల్లో ఒకటైన ఠాక్రేలు ఎన్నికల్లో పరాజయాన్ని చవిచూసినప్పటికీ వారి రాజకీయ ప్రభావం చెక్కుచెదరదని శివసేన (యూబీటీ) సేన సంజయ్ రౌత్ అన్నారు. ఠాక్రేలు అనుకుంటే నిమిషాల్లో ముంబై మూతపడుతుందని ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. 'ఠాక్రేలను తుడిచివేయడం సాధ్యం కాదు. ఇప్పటికీ ఠాక్రేలు అనుకుంటే 10 నిమిషాల్లో ముంబై మూతపడుతుంది' అని అన్నారు.బీఎంసీ ఎన్నికల నేపథ్యంలో 20 ఏళ్ల తర్వాత ఠాక్రే సోదరులు ఇటీవల తిరిగి చేతులు కలపడంపై సంజయ్ రౌత్ మాట్లాడుతూ, ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రేలు సోదరులని, వారి తల్లులు అక్కాచెల్లెళ్లని తెలిపారు. ఆ రెండు కుటుం బాలకూ తాను మిత్రుడనని, ఠాక్రే సోదరులు తిరిగి కలవడం వెనుక తన పాత్ర ఉన్నట్లయితే అది తన అదృష్టంగా భావిస్తానని చెప్పారు. ఠాక్రే సోదరుల మధ్య సైద్ధాంతిక విభేదాల గురించి మాట్లా డుతూ, శివసేన హిందుత్వ ఐడియాలజీ, కాంగ్రెస్ సెక్యులర్ ఐడియాలజీ ఉన్నప్పటికీ కలిసి పనిచే శాయని, అలాగే ఠాక్రే సోదరుల మధ్య భిన్న సైద్ధాంతిక విభేదాలున్నా దేశానికి ప్రాధాన్యతనిచ్చి ఐక్యంగా నిలిచారని అన్నారు. ఠాక్రేలు అంటేనే ఒక బ్రాండ్ అని, ఠాక్రేలు ఉన్నంత కాలం మరాఠా ప్రజలకు రక్షణ ఉంటుందని చెప్పారు.

# సీఎం కుర్చీ కోసం కుమ్ములాట లేదు- అదంతా మీ సృష్టే



**కర్ణాటక :** కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పీఠం కోసం మళ్లీ వివాదం ప్రారంభం కానుందన్న వార్తలను సీఎం సిద్ధరామయ్య ఖండి ంచారు. "రాష్ట్రంలో సీఎం కుర్చీ కోసం ఎలాంటి గొడవ లేదని, ఇదంతా కేవలం మీడియా సృష్టి మాత్రమేనన్నారు. అనవసరమైన ప్రశ్నలతో గందరగోళం సృష్టించకండని మీడి యాపై సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మంగ ళూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశా రు. సంక్రాంతి తర్వాత కాంగ్రెస్‌లో అసలు సిసలైన కుర్చీ పోరు మొదలవుతుందని బీజేపీ సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. తన ప్రభుత్వానికి, పదవికి ఎలాంటి ఢోకా లేదని, ఐదేళ్లు తామే సుస్థిర పాలన అందిస్తామని ఆయన పరోక్షంగా స్పష్టం చేశారు.అసలు గొడవ ఎందుకు వచ్చింది? కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా రెండున్నరేళ్లు పూర్తైన క్రమంలో సీఎం మార్పు ఉంటుందన్న ప్రచారం జోరందుకుంది. గత నవంబర్ 20తో ప్రభుత్వం ఐదేళ్ల కాలపరిమితిలో రెండున్నరేళ్లు దాటింది. 2023లో ప్రభుత్వ ఏర్పాటు సమయం లో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య అధికార పంపిణీ ఒప్పందం జరిగిందన్న ఊహాగానాలు ఉన్నాయి. దీని ప్రకారం, సగం కాలం సిద్ధూ, మిగతా సగం డీకే సీఎంగా ఉంటారని టాక్. ఇప్పుడు ఆ సమయం దాటడంతో బీజేపీ దీనిని రాజకీయ అస్త్రంగా వాడుకుంటోంది. "సంక్రాంతి తర్వాత చూడండి, కాంగ్రెస్ కుర్చీలాట మొదలవుతుంది" అని బీజేపీ నేతలు, సోషల్ మీడియా ప్రచారం చేస్తున్నాయి. దీనిపైనే సిద్ధరామయ్య సీరియస్‌గా స్పందించారు. "అసలు గొడవ ఎక్కడుంది? మీరే (మీడియా) సృష్టిస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్వేష ప్రసంగాల బిల్లుపై రచఈ సందర్భంగా గవర్నర్ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్న 'ద్వేషపూరిత ప్రసంగాల నిరోధక బిల్లు' గురిం చి కూడా సీఎం మాట్లాడారు. ఈ బిల్లును ఆమోదించవద్దని గవర్నర్ థవర్‌చంద్ గహ్లోత్?ను కోరింది బీజేపీ. దీనిపై సీఎం స్పందిస్తూ, "ఈ బిల్లును చట్టసభలు ఆమోదించాయి. గవర్నర్ దీన్ని తిరస్కరించలేదు, వెనక్కి పంపలేదు, అలాగని ఆమోదమూ తెలపలేదు. ఆయన ఎప్పుడు పిలిస్తే అప్పుడు రాజ్ భవన్‌కు వెళ్తాను. బిల్లు ఆవశ్యకత గురించి గవర్నర్‌కు స్వయంగా వివరిస్తాను" అని చెప్పారు. ద్వేషపూరిత ప్రసంగాలు, నేరాలకు పాల్పడితే రూ.50 వేల జరిమానాతో పాటు ఏడాది నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించేలా ఈ బిల్లులో కఠిన నిబంధనలు ఉన్నాయి.బళ్లారి పాదయాత్ర, బీజేపీ డ్రామా?బళ్లారిలో ఇటీవల జరిగిన ఘర్షణల నేపథ్యంలో బీజేపీ 'బళ్లారి టు బెంగళూరు' పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించింది. దీనిపై స్పందించిన సీఎం, "వాళ్లను యాత్ర చేసుకోనివ్వండి. వద్దని ఎవరు చెపా ్పరు?" అంటూ సిద్ధరామయ్య ఎద్దేవా చేశారు. "గతంలో మేం (కాంగ్రెస్) పాదయాత్ర చేసింది ఒక నిర్దిష్ట కారణం కోసం. అప్పట్లో బళ్లారిని గాలి జనార్దన్ రెడ్డి సోదరులు అక్రమ మైనింగ్‌తో రిపబ్లిక్ ఆఫ్ బళ్లారిగా మార్చేశారని లోకాయుక్త నివేదిక ఇచ్చింది. అసెంబ్లీలో నేను మాట్లాడితే అప్పటి సీఎం యడియూరప్ప, రెడ్డి సోదరులు అడ్డుకున్నారు. అందుకే నేను పాదయాత్ర చేసి వారి అక్రమాలను బయటపెట్టాను. అది 2013లో మా గెలుపునకు పునాది వేసింది. కానీ ఇప్పుడు బీజేపీ చేస్తోంది కేవలం రాజకీయ లబ్ధి కోసమే" అని విమర్శించారు.

# రామ్మోహన్ చొరవతో మయన్మార్ నుంచి సురక్షితంగా స్వదేశానికి తెలుగువారు



**ఢిల్లీ, జనవరి11:** విదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసపోయి, మయన్మార్ సరిహద్దుల్లో సైబర్ మాఫియా చేతిలో చిక్కుకున్న భారతీయుల కథ సుఖాంతమైంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీసుకున్న వేగవంతమైన చర్యల వల్ల బాధితులు సురక్షితంగా ఢిల్లీ చేరుకు న్నారు.అసలేం జరిగిందంటేమంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి కొంతమందిని ఏజెంట్లు విదేశాలకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి వారిని అక్రమంగా మయన్మార్ సరిహద్దుల్లోని సైబర్ క్రైమ్ కేంద్రాలకు తరలించారు. అక్కడ వారిని గదుల్లో బంధించి, శారీరకంగా హింసించడమే కాకుండా.. బలవంతంగా సైబర్ నేరాలకు పాల్పడేలా ఒత్తిడి తెచ్చారు. బాధితుల పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే రామ్మోహన్ నాయుడు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. రామ్మోహన్ విన్నపంతో తెలుగువాళ్లను భారత్‌కు తీసుకొచ్చింది విదేశాంగశాఖ. రంగం లోకి కేంద్రమంత్రి.బాధితుల గోడు విన్న వెంటనే రామ్మోహన్ నాయుడు.. కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జయశంకర్‌కు లేఖ రాశారు. విదేశాంగ శాఖ ద్వారా మయన్మార్‌లోని యాంగాన్ భారత దౌత్య కార్యాలయాన్ని అప్రమత్తం చేశారు. బాధితుల విముక్తి కోసం స్థానిక అధికారులను సమన్వయం చేస్తూ, వారిని క్షేమంగా రప్పించే వరకు మంత్రి పర్యవేక్షించారు. కేంద్ర ప్రభుత్వం చేసిన నిరంతర ప్రయత్నాల ఫలితంగా భారతీయులు మాఫియా చెర నుంచి విడుదలయ్యారు.స్వస్థలాలకు చేరిక.ఢిల్లీ చేరుకున్న బాధితులకు కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి వారిని వారి స్వస్థలాలకు పంపించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఏపీ అధికారులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా బాధితులు, వారి కుటుంబ సభ్యులు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విదేశాల్లో ఉన్న భారతీయుల భద్రత, సంక్షేమం పట్ల మా ప్రభుత్వం అంకితభావంతో ఉందని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఎక్కడ మన తెలుగువారు ఇబ్బందుల్లో ఉన్నా ఆదుకోవడానికి సిద్ధంగా ఉంటా మని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భరోసా కల్పించారు.

# పార్టీ పగ్గాలు ఇచ్చి మాట్లాడండి ఒవైసీపై బీజేపీ ఫైర్




**మహారాష్ట్ర :**మొరిగే కుక్కలు ఎప్పుడూ కరవవు, బురఖా వేసుకున్న మహిళ ఈ దేశానికి ప్రధాని అయితే, భారత్ ఒక 'ఇస్లామిక్ స్టేట్'గా మారిపోతుంది" అంటూ బీజేపీ సీనియర్ నేత నితేశ్ రాణే ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై నిప్పులు చెరిగారు. ఏదో ఒక రోజు హిజాబ్ ధరించిన మహిళ భారత ప్రధాని అవుతుం దన్న ఒవైసీ వ్యాఖ్యలపై రాణే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒవైసీ వ్యాఖ్యలు దేశాన్ని ఇస్లామిక్ రాజ్యంగా మార్చే కుట్రలో భాగమేనని, హిందువులను భయపెట్టడానికే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇస్లామిక్ రాజ్యంగా మారుస్తారు, రాణే హెచ్చరికముంబయిలో విలేకరులతో మాట్లాడుతూ నితేష్ రాణే కీలక ఆరోపణలు చేశారు. "ఒవైసీ మనల్ని బెదిరించాలని చూస్తున్నారు. హిందువులను భయభ్రాం తులకు గురిచేయడమే ఆయన లక్ష్యం. రేపు పొద్దున బురఖా వేసుకున్న మహిళ ప్రధాని అయితే, దేశంలో పరిస్థితి దారుణంగా మారుతుంది. బలవంతపు మత మార్పిడిలు జరుగుతాయి. అంద రినీ ఇస్లాంలోకి మారుస్తారు. ఈ హిందూ దేశాన్ని ఇస్లామిక్ రాజ్యంగా మారుస్తారు. అప్పుడు మనం మన ఇళ్లలో కనీసం పూజలు కూడా చేసుకోలేం. బయటకొచ్చి 'జై శ్రీరామ్' అని గట్టిగా నినదించలేం. 'ఐ లవ్ మహదేవ్' అని బ్యానర్లు కట్టుకో లేం. హిందువుల అస్తిత్వానికే ముప్పు వాటిల్లుతుంది. అందుకే ఒవైసీ కలలను సాగనివ్వకూ డదు" అని రాణే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అసలు ఒవైసీ ఏమన్నారు?మహారాష్ట్రలోని షోలాపూర్ లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఒవైసీ ప్రసంగించారు. "పాకిస్థాన్ రాజ్యాంగం వేరు, మన బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం వేరు. పాకిస్థాన్‌లో ఒక్క మతానికి చెందిన వారే ప్రధాని కాగలరు. అక్కడ వేరే మతస్థులకు అవకాశం లేదు. కానీ మన భారత రాజ్యాంగం గొప్పది. ఇక్కడ ఎవరైనా ప్రధాని, సీఎం లేదా మేయర్ కావచ్చు. అందుకే ఏదో ఒక రోజు హిజాబ్ కట్టుకున్న మా ఆడబిడ్డ ఈ దేశానికి ప్రధాని అవుతుంది. ఇది నా కల. ఆ రోజు కచ్చితంగా వస్తుంది" అని ఒవైసీ ఆశాభావం వ్యక్తం చేశారు. ముందు మీ పార్టీ పగ్గాలు ఇవ్వండి – పూనావాలా ఒవైసీ వ్యాఖ్యలకు బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా కౌంటర్ ఇచ్చారు. "ఒవైసీ, రాజ్యాంగం ఎవరినీ అడ్డుకోదు. ఎవరైనా కలలు కనొచ్చు. కానీ ఇతరులకు చెప్పే ముందు, మీరు ఆ పని చేసి చూపించండి. మీ పార్టీ జాతీయ అధ్యక్షురాలిగా ఒక హిజాబ్ లేదా బురఖా ధరించిన మహిళను నియమించండి. పోనీ ఒక 'పస్మాండా' ముస్లింనైనా ఆ పదవిలో కూర్చోబెట్టండి. మీరేమో మహిళలను అధ్యక్షురాలిని చేయరు, కానీ దేశానికి మాత్రం మహిళా ప్రధాని కావాలా? మీ పార్టీ పేరులోనే 'ముస్లిమీన్' అని పెట్టుకుని, ఇతరులకు లౌకికవాదం పాఠాలు చెప్పకండి" అని ఎక్స్ వేదికగా సవాల్ విసిరారు.

# మాపై దృష్టిపెట్టడం ఆపు ట్రంప్



**ఇరాన్, జాతీయం10:** ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇరాన్‌లో నిరసనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. రాజధాని టెహ్రాన్ సహా పలు నగరాల్లో ఆందోళనకారులు వీధుల్లోకి వచ్చి నిరస నలకు దిగుతున్నారు. ఈ ఆందోళనపై చాలా రోజుల తర్వాత ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ స్పందించారు. విదేశీ శక్తుల చేతుల్లో కిరాయి సైనికుల్లా వ్యవహరించే వారిని సహించబోమంటూ ఆందోళనకారులను హెచ్చరించారు.అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కువార్నింగ్ ఇచ్చాడు. ఇరాన్ ఆందోళనలపై సోషల్ మీడియాలో స్పందిస్తూ ఓ పోస్ట్ పెట్టారు. 'కొందరు మన దేశ వీధులను పాడుచేసి.. మరో దేశ అధ్యక్షుడిని సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అలాంటి వారి కోసం రోడ్డెక్కి దేశ పరువు తీయొద్దు. విదేశీ శక్తుల చేతుల్లో కిరాయి సైనికుల్లా వ్యవహరించే వారిని ఇస్లామిక్ రిపబ్లిక్ సహించబోదు. అలానే ఈ సమయంలో ఇరాన్ యువత ఏకతాటిపై నిలవాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఎలాంటి శత్రువునైనా ఇరాన్ ఎదుర్కోగలుగుతుంది' అని ఖమేనీ అభిప్రా యపడ్డారు.ఇతర దేశాలకు నీతులు చెప్పే ముందు సొంత దేశంపై దృష్టిపెట్టాలంటూ ఖమేనీ హితవు పలికారు. 'అహం కారంతో ఉన్న అమెరికా అధ్యక్షుడు ఓ విషయం తెలుసుకోవాలి. ఫారో, నిమ్రోద్, మహమ్మద్ రెజా వంటి ప్రపంచంలోని అహంకార నాయకులు తమ గర్వం పరాకాష్టకు చేరిన క్షణంలోనే పతనమయ్యారు. ట్రంప్ కూడా అదే గతి పడుతుంది'.. అని అయతొల్లా అలీ ఖమేనీ ఆ పోస్ట్‌లో రాశారు. మరోవైపు నిరసనలు తగ్గే సూచనలు కనిపించకపోవడంతో ఇరాన్‌లో మరింత కఠినమైన చర్యలు తప్పవని తెలుస్తోంది. శనివారం ఆ దేశ అటార్నీ జనరల్ మొహమ్మద్ మొవాహెది ఆజాద్ మీడియాతో మాట్లాడుతూ.. నిరసనలలో పాల్గొనే ఎవరినైనా శత్రువుగా పరిగణిస్తామని, అలాంటి వారికి మరణశిక్ష విధిస్తామని హెచ్చరించారు. డిసెంబర్ 2026 ఆర్థిక బడ్జెట్‌పై ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. ఆర్థిక సంక్షోభంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, తారాస్థాయికి చేరుకున్న నిరుద్యోగ సమస్యతో పాటూ రాజకీయ స్వేచ్ఛకు భంగం కలగడంతో.. ఇరాన్ వ్యాప్తంగా ఆందోళనలు మొదల య్యాయి. 2025 డిసెంబర్ 28న మొదలై.. ప్రస్తుతం 27 ప్రావిన్సుల్లో 250కి పైగా ప్రాంతాలకు నిరసనలు విస్తరించాయి

# బంగ్లాదేశ్, చైనా కదలికలపై భారత్ డేగ కన్ను



**బంగ్లాదేశ్ :** పక్కల్లో బల్లెంలా మారుతున్న చైనా, బంగ్లాదేశ్ పై కదలికలపై నిఘా మరింత కట్టుదిట్టం చేయడానికి భారత్ సిద్ధ మైంది. ఈ మేరకు ఉత్తర బంగాళాఖాతంలో దాయాదుల చర్య లపై కన్నేసేం దుకు మరో నౌకాదళ స్థావరాన్ని (నేవీ బేస్) ఏర్పా టు చేసేందుకు ఇండియన్ నేవీ రెడీ అయింది. బంగా ళాఖాతంలోని పశ్చిమ బెంగాల్ తీరం హల్దియాలో కొత్త నౌకాదళ స్థావరం ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇప్పటికే ఉన్న హల్దియా డాక్ కాంప్లెక్స్‌లో స్వల్ప స్థాయి యుద్ధ నౌకల్ని మోహరించడానికి అనువుగా విస్తరణ పనులు చేపట్టనున్నారు. కొత్తగా ఏర్పాటు చేసే హల్దియా నేవీ బేస్‌లో.. ఫాస్ట్ ఇంటర్‌సెప్టర్ క్రాఫ్ట్‌లు), 300-టన్నుల న్యూ వాటర్ జెట్ ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్‌లను మోహరించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ఇవి గంటకు 40--45 నాట్ల వేగంతో ప్రయాణిం చగలవు. ఎమర్జెన్సీ సమయంలో త్వరితగతిన స్పందించడానికి ఈ నౌకలు ఉపయోగపడతాయి. అంతేకాకుండా అవి సీఆర్ఎన్-91 గన్స్ ఈ నౌకల్లో ఉంటాయి. నాగాస్త్ర వ్యవస్థ కూడా అమర్చి ఉంటుంది. అందుకే వీటిని వేగంగా ప్రతిస్పం దించడానికి, నిఘా ఉంచడానికి ఉపయోగిస్తారు. హల్దియా బేస్‌లో ఇలాంటి నౌకలు ఉంటే. అత్యవసర సమయాల్లో శత్రు దేశాల కుట్రలను తిప్పికొట్ట డంలో కీలకంగా మారుతాయిఇటీవలి కాలంలో హిందూ మహా సముద్రం, బంగాళాఖాతంలో చైనా నేవీ దూకుడుగా వ్యవహ రిస్తోంది. అంతేకాకుండా బంగ్లాదేశ్ నుంచి సముద్ర మార్గాల ద్వారా అక్రమ చొరబాట్లు కూడా జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త బేస్ ఏర్పాటు చేయాలని భారత నౌకదళం భావించింది. ఈ నౌకాదళ స్థావరం భారత్‌కు వ్యూహాత్మకంగా అదనపు బలంగా మారుతుంది. కాగా, ఇక్కడ వంద మంది నేవీ ఆఫీసర్లు, నావికా సిబ్బంది పని చేయనున్నట్లు తెలుస్తోంది.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# గ్రామీణ ముఖచిత్రం మారబోతోంది

- ఉపాధి హామీ ఇక 125 రోజులు
- కాంగ్రెస్ కుట్రలపై 'కాషాయ' కన్నెర్ర: అబద్ధాలను పాతరేస్తాం.. అభివృద్ధిని పరిగెత్తిస్తాం
- రైతన్నకు భరోసా.. కూలీకి దిశానిర్దేశం.
- మోదీ సర్కార్ సంచలన చట్టం 'విబి జి రామ్ జి'
- గ్రామ స్వరాజ్యానికి పెద్దపీట.. పంచాయతీలే ఇక సుప్రీం.
- మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.

**వైరా** :దేశవ్యాప్తంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తూ, గ్రామీణ పేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన 'వికసిత్ భారత్ – రోజ్ గార్ ఔర్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్): విబి జి రామ్ జి అధినియమ్, 2025' చట్టం విప్లవాత్మకమైనదని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం వైరా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో
వికసిత్ భారత్ – రోజ్ గార్ ఔర్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్): విబి జి రామ్ జి అధినియమ్, 2025'పై మాట్లాడారు. దశాబ్దాలుగా ఉపాధి హామీ పథకంలో ఉన్న లోపాలను సరిదిద్దుతూ, అన్నదాతకు, కూలీకి ఇబ్బంది లేకుండా రూపొందించిన ఈ చట్టంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు చేస్తున్న విషప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పికొట్టారు . ప్రతిపక్షాల ఆరోపణలను ఎండగట్టారు. గ్రామాల్లో గందరగోళం సృష్టించి, సామాన్య ప్రజలను తప్పుదోవ పట్టించడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని ఆయన దుయ్యబట్టారు .

**ఉపాధి దినాలు పెంపు.. ఆలస్యం అయితే పరిహారం**
గతంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద కేవలం 100 రోజుల పని దినాలు మాత్రమే ఉండేవని, కానీ తమ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం ద్వారా ఇకపై పేదలకు ఏడాదికి 125 రోజుల పాటు ఉపాధి గ్యారంటీ లభిస్తుందని కోటేశ్వరరావు స్పష్టం చేశారు . ఇది కేవలం పేరు మార్పు కాదని, గ్రామీణుల తలరాతను మార్చే చట్టమని ఆయన అభివర్ణించారు. పని అడిగిన నిర్ణీత



సమయంలోగా ఉపాధి కల్పించకపోతే నిరుద్యోగ భత్యం ఇవ్వడమే కాకుండా, ఒకవేళ వేతనాలు చెల్లించడంలో జాప్యం జరిగితే అదనపు పరిహారం కూడా చెల్లించేలా చట్టంలో కఠిన నిబంధనలు పొందుపరిచామని ఆయన వెల్లడించారు . పేదవాడి కష్టానికి తగిన ప్రతిఫలం సకాలంలో అందాలన్నదే మోదీ గారి సంకల్పమని ఆయన గుర్తు చేశారు.

**ఢిల్లీ పెత్తనం లేదు.. పంచాయతీలదే అధికారం**
కొత్త చట్టం వస్తే పథకాలన్నీ ఢిల్లీ నుంచే నిర్ణయిస్తారని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంలో ఇసుమంతైనా నిజం లేదని నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు. గ్రామాల్లో ఏ పని చేయాలి, నిధులు ఎలా ఖర్చు చేయాలనేది ఇకపై గ్రామ సభలు, గ్రామ పంచాయతీలే నిర్ణయిస్తాయని ఆయన తేల్చిచెప్పారు . కేంద్రం పెత్తనం ఏమాత్రం ఉండదని, కుటుంబాల నమోదు నుంచి జాబ్ కార్డుల జారీ వరకు, పనుల ఎంపిక నుంచి అమలు వరకు సర్వాధికారాలు గ్రామ పంచాయతీలకే కట్టబెట్టామని తెలిపారు . ఈ చట్టం కింద మంజూరయ్యే పనుల్లో కనీసం 50 శాతం పనులను నేరుగా గ్రామ పంచాయతీల ద్వారానే అమలు చేస్తారని, దీనివల్ల స్థానిక అవసరాలకు తగిన మౌలిక సదుపాయాలు సమకూరుతాయని ఆయన వివరించారు .

**రైతుకు మేలు చేసేలా '60 రోజుల విరామం'**
వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగే సమయంలో కూలీలు దొరక్క రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్యకు తమ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. విత్తనాలు వేసేటప్పుడు, నాట్లు, కోతల సమయంలో వ్యవసాయ కూలీలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, ఆ సమయంలో రైతులకు అండగా ఉండేందుకు ఏడాదిలో 60 రోజుల పాటు ఈ పథకం పనులను నిలిపివేసే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించామని తెలిపారు . దీనివల్ల వ్యవసాయ పనులకు ఆటంకం కలగదని, అటు రైతుకు, ఇటు కూలీకి



ఉభయతారకంగా ఉంటుందని ఆయన విశ్లేషించారు .

**మహిళా సాధికారత.. పారదర్శకతకు పెద్దపీట**
కేవలం మట్టి పనులకే పరిమితం కాకుండా, గ్రామీణ మహిళల నైపుణ్యాభివృద్ధికి ఈ చట్టం పెద్దపీట వేస్తోందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల కోసం షెడ్ల నిర్మాణం, సంతల ఏర్పాటు, నైపుణ్య కేంద్రాల స్థాపన వంటి పనులు చేపట్టి, మహిళలు గ్రామంలోనే గౌరవప్రదంగా జీవించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు . అలాగే అవినీతికి ఆస్కారం లేకుండా బయోమెట్రిక్ హాజరు, జిఐఎస్ ఆధారిత ధృవీకరణ వంటి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నామని, ప్రతి పనికి సోషల్ ఆడిట్ తప్పనిసరి చేశామని అన్నారు . ఈ పథకానికి వెన్నెముకగా నిలిచే ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల నిర్వహణ వ్యయాన్ని 6 శాతం నుంచి 9 శాతానికి పెంచామని, తద్వారా వారికి సకాలంలో గౌరవ వేతనం అందుతుందని హామీ ఇచ్చారు .

కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలుమానుకోవాలని, లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరించారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదేశాల మేరకు, ప్రతి గ్రామానికి వెళ్లి ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పి స్తామని, విపక్షాల కుట్రలను తిప్పికొడతామని ఆయన స్పష్టం చేశారు .ఈ విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు , నల్గొండ జిల్లా ఇంచార్జ్ సన్నీ ఉదయ ప్రతాప్, నాయకులు ఇవి రమేష్, మందడపు సుబ్బారావు, మనుబోలు వెంకటకృష్ణ , సైదే శ్వర రావు ,మేకల నాగేందర్, ఆర్ వి ఎస్ యాదవ్, బోయల వెంకట్, చిన్ని కృష్ణ, కళ్యాణ్ ,వరదరాజు , వెంకి తదితరులు పాల్గొన్నారు.

## ఈసారి భోగి పండుగ చాలా స్పెషల్, మళ్లీ 2040 లోనే

పల్లెటూరులు చలి దుప్పటి కప్పుకున్నాయి. మంచు పొరలు గ్రామాన్ని దాచేస్తున్నాయి. అందుకే ప్రకృతిలో ప్రతిదానికి ఒక యాక్షన్ ఉంటే.. దానికి రియాక్షన్ కూడా కచ్చితంగా ఉంచే తీరుతుంది. చలికాలం అందాన్ని వీక్షించాలి.. కానీ అదే చలి ఎక్కువైతే ఆరోగ్యానికి ఇబ్బంది తప్పదు. అందుకే మన సంస్కృతి, సాంప్రదాయాలను పండుగలతో జోడించారు. అందులో చాలా ముఖ్యమైంది ఈ సంక్రాంతి. పెద్ద పండుగకి తొలి సంకేతం భోగి. చలి చప్పుళ్ల మధ్య తెల్లవారుజామున ఊళ్లన్నీ వెలుగుల్లో మునిగిపోతాయి. ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మల మధ్య నిప్పురవ్వలు ఎగిసిపడతాయి. ఇదే భోగి. సంక్రాంతి సంబరాలకు తొలి శుభారంభం. కేవలం సంప్రదాయం కాదు... తరతరాల విశ్వాసం, ఆరోగ్య విజ్ఞానం, ఆధ్యాత్మిక సంకల్పం మేళవించిన పర్వదినం భోగి. అయితే ఈ సారి వచ్చే భోగి చాలా విశేషమైంది మాత్రమే కాదు చాలా అరుదైంది కూడా. ఎందుకంటే...
భోగి అంటే వెలుగుల పండుగకు తొలి అడుగు. భోగి మంటల్లో పాత దుఃఖాలు కాలిపోతాయి... ఉత్తరాయణంతో కొత్త ఆశలు ఉదయిస్తాయి... గోదాదేవి సంకల్పంతో భక్తి పరిమళిస్తుంది... అందుకే 2026 భోగి... కేవలం పండుగ కాదు... వెలుగు, వేడి, విశ్వాసం మిళితమైన మహాపర్వం. ఈ ఏడాది భోగి పండుగకు పంచాంగపరంగా అరుదైన ఏకాదశి యోగం కలగడం వల్ల ఈసారి భోగికి మరింత ప్రత్యేకత ఏర్పడింది. దాని గురించి తెలుసుకునే ముందు భోగి అనే పదం వెనుక అర్థాన్ని తెలుసుకుందాం..భోగి.. 'భగ' అనే మూలపదం నుంచి పుట్టింది ... వేడి పుట్టించే శక్తికి ప్రతీక భోగి. ధనుర్మాసంలో చలి తీవ్రత అధికంగా ఉండే వేళ, శరీరాన్ని రక్షించుకునే ప్రకృతి సిద్ధమైన మార్గమే భోగి మంటలు. ఈ మంటలు వెచ్చదనానికే కాదు... గాలిని శుద్ధి చేసి, శరీరాన్ని ఉత్సాహంతో నింపే ప్రక్రియగా పూర్వీకులు భావించారు. ఆవుపేడ పిడకలు, రావి, మామిడి, మేడి వంటి ఔషధ గుణాలు కలిగిన చెట్ల బెరళ్లను కాల్చడం వెనుక ఆరోగ్య శాస్త్రం దాగి ఉంది. నెయ్యి సమర్పణతో వెలువడే పొగను పీల్చడం వల్ల నాడీవ్యవస్థ చైతన్యవంతమవుతుందని ఆయుర్వేదం చెబుతుంది. అందుకే భోగి మంటలు కేవలం



చలికాచుకోవడానికి మాత్రమే అని చూడకుండా... జీవశక్తికి ఆహ్వానంగా భావించాలి. ఉత్తరాయణానికి ముందస్తు ఆహ్వానంభోగి అనంతరం సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తాడు. ఇది దేవతల పగలు ప్రారంభమయ్యే శుభకాలంగా భావిస్తారు. చీకటి నుంచి వెలుగులోకి... శీతాకాలం నుంచి ఉత్సాహకాలానికి... బాధల నుంచి ఆశల వైపు సాగే మార్పుని భోగి సూచిస్తుంది. ఆధ్యాత్మికంగా చూస్తే, దక్షిణాయనంలో ఎదురైన కష్టనష్టాలను మంటల్లో దహనం చేసి, ఉత్తరాయణంతో సుఖసంతోషాలను స్వాగతించడమే భోగి తత్త్వం.బలి చక్రవర్తి – భోగి మంటల వెనుక పురాణ కథభోగి మంటలతో ముడిపడి ఉన్న మరో విశ్వాసం బలి చక్రవర్తికి సంబంధించినది. వామన అవతారంలో శ్రీమహావిష్ణువు బలిని పాతాళానికి పంపిన తరువాత, సంవత్సరానికి ఒకసారి భూలో కానికి వచ్చి ప్రజలను దర్శించి ఆశీర్వదించే వరం ఇచ్చాడని పురాణాలు చెబుతాయి. సంక్రాంతికి ముందు రోజు బలిని ఆహ్వానించేందుకు గాను ఇళ్ల ముందర భోగి మంటలు వేస్తారని పెద్దల మాట.2026 భోగి అరుదైన ఆధ్యాత్మిక సమ్మేళ నం2026లో భోగి పండుగ రోజునే పుష్య మాసం కృష్ణ పక్షం ఏకాదశి ప్రారంభమవుతోంది. ఇది షట్తిల ఏకాదశిగా ప్రసిద్ధి. తిథి ప్రారంభం జనవరి 13 మధ్యాహ్నం 3:18 నిమిషాలకు ప్రారంభమై.. జనవరి 14 సాయంత్రం 5:53 గంటలకు ముగుస్తుంది. భోగి పండుగకు ఏకాదశి తిథి కలవడం అత్యంత అరుదైన యోగమని పండితులు పేర్కొంటున్నారు. ఈ కారణంగా 2026 భోగి సాధారణ పండుగ కాకుండా మహావిశిష్టమైన దినంగా నిలుస్తోంది. భోగి మంటలు సాయంత్రం సమయంలో వేయడం శుభప్రదం కాదు కాబట్టి.. సూచిస్తున్నారు.

# రామగుండానికి వరాల జల్లు

- అర్హులైన పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.
- 800 మెగా వాట్ల విద్యుత్తు కేంద్రం నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం.
- రామగుండంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్ని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం,మంత్రులు




**గోదావరిఖని** :ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రభుత్వ సలహాదారు హర్క వేణుగోపాల్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు, జే.అరుణ శ్రీ డి. వేణు, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, లతో కలిసి రామగుండంలో నగరంలో వివిధ డివిజన్ లలో 80 కోట్ల 52 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు, టి.యూ.ఎఫ్.ఐ.డి ద్వారా 88 కోట్ల 90 లక్షల రూపాయలతో చేపట్టనున్న నీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణ సరఫరా, ఆర్శాఖ ద్వారా చేపట్టనున్న 6.5 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నగరంలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు ,494 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడి ంగ్స్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఢిల్లీలో బడ్జెట్ తయారీ సంబంధిత సమావేశం ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే పట్టుబట్టి ఈ కార్యక్రమానికి తనను రప్పించారని తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని పని చేయడం ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన కీలకమైన అంశమని, రాష్ట్ర క్యాబినెట్ లోని మంత్రులందరిపై ఒత్తిడి పెంచుతూ రామగుండం ప్రాం తానికి అవసరమైన పనులు స్థానిక ఎమ్మెల్యే చేయిం చుకుంటున్నారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు.
గత పాలకులు పేదలకు వ్యతిరేకంగా పని చేశారని , ప్రజల కష్టాలను చూసి ప్రతిపక్ష నాయకుడిగా ఆ రోజులలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహి ంచి, ఈ ప్రాంత సమస్యలను ఆనాడే గుర్తించడం జరిగిందని అన్నారు. పేద ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరమే 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు.
పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని చెప్పారు. పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసినప్పుడే ప్రభుత్వానికి సంతోషం ఉంటుందని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు ప్రభుత్వం లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రతినెల ఉచితంగా సరఫరా చేస్తుందని అన్నారు.29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 24 గంటల త్రీ ఫేస్ విద్యుత్తు , 52 లక్షల పైగా నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, 8600 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు.పేద మధ్య తరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ ఆర్థిక శక్తిగా తెలంగాణ అభివృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పాలకుర్తి ఎత్తిపోతల పథకం పనులు త్వరలో చేపడతామని అన్నారు.స్థానికంగా రామగుండం ప్రాంత ప్రజలకు థర్మల్ పవర్ ప్రాజెక్ట్ తో భావోద్వేగ సంబం ధం ఉందని, ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు కృషి మేరకు రాష్ట్ర క్యాబినెట్ రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి ఆమోదం తెలిపిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నార ు.శ్రీపాద ఎల్లంపల్లి ,ఎన్టిపిసి , సింగరేణి, కేశోరాం సిమెంట్స్, ఎరువుల కర్మాగారం వంటి ప్రాజెక్టుల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రామగుండం ప్రాంతంలో 10 సంవత్సరాలపాటు ఎటువంటి ప్రాజెక్టులు గత పాలకుల హాయంలో తేలేదని డిప్యూటీ సీఎం విమర్శించారు.
సింగరేణి కాలరీస్ సంస్థ కాపాడేందుకు రేర్ ఎర్త్ మేటిరియల్స్ మైనింగ్ లో కూడా భాగస్వామ్యం అయ్యేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. సింగరేణి కార్మికులకు, జెన్ కో, డిస్కంలో పనిచేసే సిబ్బందికి ప్రభుత్వం కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించిందని, అదే రీతిలో రాష్ట్రంలో పనిచేసే ఐదు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కోటి రూపాయల బీమా ప్రభుత్వం ప్రారంభిస్తుందని అన్నారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ**
గత పాలకుల హయాంలో పేదల కోసం ఇల్లు నిర్మించ లేదని వారి కోసం మాత్రం పెద్ద పెద్ద భవనాలు కట్టుకున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు.
కార్పొరేషన్ పరిధిలో మరో తహసిల్దార్ నియమించే దిశగా క్యాబినెట్ లో అవసరమైన నిర్ణయం త్వరలో తీసుకుంటామని తెలిపారు.
రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందించామని తెలిపారు. మొండి గోడలుగా ఉన్న 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రామగుండం నగరంలో నేడు పంపిణీ చేస్తున్నామని, మరో 300 ఇండ్లకు లబ్ధిదారులను ఫైనల్ చేస్తే వారికి నిధులు కేటాయించి పెండింగ్ పనులు పూర్తి చేయించే కార్యక్రమం చేపడతామని అన్నారు.
1717 లబ్ధిదారులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు నేడు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సింగరేణి పరివాహక ప్రాంతంలో సింగరేణి కార్మికుల ఇంటి స్థలాలు క్రమబద్ధికరించేందుకు గతంలో వైయస్సార్ జారీ చేసిన 76 ఉత్తర్వులను నేడు మరోసారి అమలు చేసి అర్హులైన కార్మికులకు తప్పనిసరిగా ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు.

**మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..**
రామగుండం ప్రాంతంలో ఉన్న నిరుపేదలు, యువకులు, కార్మికులకు మంచి చేయాలని ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే నిరంతరం పని చేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. చివరి ఆయకట్టుకు సాగు నీరు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని చెప్పారు.
నగరంలో రోడ్డు వెడల్పు పనుల వల్ల నష్టపోయే నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాణిజ వ్యాపార సంస్థలు నగరంలో వృద్ధి చెందాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. నేడు 600 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు నాంది పలికామని అన్నారు. అర్హత ఉండి ఇండ్లు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని, రాబోయే దశలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు.
ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వక్రీకరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న అబద్ధపు ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నగరంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా తప్పనిసరిగా పరిష్కరిస్తామని అన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ..
వెనుకబడిన రామగుండం ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు
రామగుండంలో ఆలయాల అభివృద్ధి కోసం సుమారు మూడు కోట్ల రూపాయలు దేవాదాయ శాఖ తరపున మంజూరు చేసామని మరో మూడు కోట్లు మంజూరు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ....**
చిన్నతనంలో తాము చదువుకున్న పాఠశాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఎస్సీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని ప్రతిపాదనలు పంపాలని మంత్రి ఎమ్మెల్యే కు సూచించారు.
జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. 10 నుంచి 15 సంవత్సరాలు పెండింగ్ ఉన్న అంశాలను పరిష్కరించి నేడు 1700 పైగా నిరుపేద కుటుంబాలకు వివిధ పథకాల ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.మేడిపల్లి గ్రామంలో దారిద్ర రేఖ దిగివకు ఉన్న 212 నిరుపేద కుటుంబాలకు, జనగామ గ్రామంలో 31 మంది ట్రాన్స్ జెండర్లకు, గోదావరిఖనిలో వరద ప్రభావిత ప్రాంతాలకు చెందిన 129 మంది పేద కుటుంబాలకు, మారేడు పాక గ్రామంలో చాలా కాలంగా పెండింగ్ ఉన్న సింగరేణి భూ సమస్య పరిష్కారం చేసి 162 కుటుంబాలకు, జిఓ 76 పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించి పట్టాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ....**

గత 10 సంవత్సరాల పాటు రామగుండం నగరాన్ని అప్పటి పాలకులు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. 800 మెగా వాట్ల థర్మల్ విద్యుత్ కేంద్ర ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం గుర్తించి సంస్థ లాభాల్లో వాటా కింద బోనస్ అందించిందని అన్నారు. మేడిపల్లి లో పీపీఏ పద్ధతులో విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.
గతంలో వైఎస్ఆర్ 18 వేల నిరుపేదలకు పట్టాలు పంపిణీ చేశారని, మరో 7 వేల పేదలకు పట్టాల పంపిణీ అవసరం ఉందని అన్నారు. రామగుండం నగరంలో మరో తహసిల్దార్ కార్యాలయం, జూనియర్ కళాశాల భవనం అవసరం ఉందని , వెంటనే మంజూరు చేయాలని కోరారు. ట్రాన్స్ జెండర్ సంక్షేమం కోసం ప్రభుత్వం మొదటి సారి హైదరాబాద్ లో ట్రాఫిక్ పోలీస్ ఉద్యోగం అందించారని, నేడు మన రామగుండం లో మరో 50 మంది ట్రాన్స్ జెండర్ లకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు.రామగుండం జనరల్ ఆసుపత్రి నిర్మాణానికి మరో 50 కోట్ల మంజూరు చేసి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. వ్యాపార, వైద్య, పర్యాటక కేంద్రంగా రామగుండం అభివృద్ధి చేస్తామని తెలిపారు. రామగుండం లో దేవాలయాలను పురావస్తు శాఖ ద్వారా 12 కోట్ల అభివృద్ధి చేయాలని కోరారు. నగరంలో నిర్మించిన 700 ఇండ్లకు మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు పంపిణీ చేశామని, పెండింగ్లో ఉన్న మరో 150 ఇండ్లకు నిదుర మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అంతర్గా లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసామని, అదేవిధంగా ప్రభుత్వం పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు 450 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, డిపిఆర్ తయారీ పనులు వేగవంతం చేయించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, డిసిపి రాంరెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , పిడి హౌసింగ్ రాజేశ్వం ్రావు, ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# శ్రీ గోపికృష్ణ కాలనీలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

- కనువిందు చేసిన చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు
-ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు పట్టుచీరల పంపిణీ
- భారీగా తరలివచ్చిన కాలనీ వాసులు









**మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, జనవరి 11** నాగారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ గోపికృష్ణ కాలనీలో సంక్రాంతి సంబరాలు–2026 అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీ గోపికృష్ణ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ వేడుకలు కాలనీలో పండుగ వాతావరణాన్ని నింపాయి. శనివారం సాయంత్రం చిన్నారులకు నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు భారతీయ సంప్రదాయ దుస్తులు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో ర్యాంప్ వాక్ చేసి ఆహూతులను ముగ్ధులను చేశారు. ఉత్సాహంగా రంగవల్లికల పోటీలు:ఆదివారం ఉదయం మహిళల కోసం నిర్వహించిన ముగ్గుల పోటీలు పోటాపోటీగా సాగాయి. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా నాగారం మాజీ జడ్పీటీసీ శ్రీమతి బండారు రమాదేవి మల్లేష్ యాదవ్ వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా 20వ వార్డు మాజీ కౌన్సిలర్ అన్నంరాజు సురేష్, మాజీ కౌన్సిలర్ కౌకుట్ల కృష్ణా రెడ్డి విచ్చేసి విజేతలను అభినందించారు. బహుమతుల ప్రదానం:ముగ్గుల పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన శ్రీమతి అశ్వినీకి పట్టుచీర, మెమెంటో అందజేశారు. ద్వితీయ విజేత చాడ అనూష సందీప్‌కు సెమీ పట్టుచీర, తృతీయ విజేత కుమారి దేవులపల్లి శ్రావణికి ఫ్యాన్సీ చీరతో పాటు మెమెంటోలను అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఘనంగా నిర్వహణకాలనీ అధ్యక్షులు కెమిడి కొమురయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీధర్, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస చారి, కోశాధికారి వి. నర్సింగ్ రావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస యాదవ్, 20వ వార్డు ప్రెసిడెంట్ భాస్కర రామారావు పాల్గొన్నారు. అలాగే కమిటీ సభ్యులు సరళ, సునంద, మంజుల, స్వరూప, సంకేత్, ప్రవీణ్ యాదవ్, జీవన్ యాదవ్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలు కాలనీలో ఐక్యతను చాటాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా జరుగుతున్న ప్రసిద్ద హజ్రత్ ఫతే ఖాన్ దర్గా 141వ ఉర్సు ఉత్సవాలు.

- ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన ట్రాజజవర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.









**సంగారెడ్డి, జనవరి 11, :**సంగారెడ్డి పట్టణం లోని ప్రసిద్ధ ఫతేఖాన్ దర్గా 141 ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఆదివారం తో ముగుస్తాయి. శనివారం టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఫతేఖాన్ దర్గా ను మైనార్టీ నేతలు దర్గా కమిటీ సభ్యులు వక్ఫ్ అధికారులతో కలిసి సందర్శించారు. ఫతే ఖాన్ బాబా దర్గా లో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. అనంతరం ఖవ్వాలి కార్యక్రమంలో పాల్గొని అందరికి ఫతే ఖాన్ దర్గా ఉర్సు ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఉర్స్ ఉత్సవాలకు వచ్చిన యాత్రికులతో జగ్గారెడ్డి మాట్లాడారు. యాత్రికులకు భోజన వసతి, మంచి నీళ్లు లాంటి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని దర్గా కమిటీ సభ్యులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌హాఫిజ్ షేక్ షఫీ, మొయిజ్ తాహేర్ కూన సంతోష్ కిరణ్ గౌడ్ ,గౌస్ మరియు వక్ఫ్ అధికారులు సంగారెడ్డి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# కీసరలో ఘనంగా 205వ వారం జ్ఞానమాల

- అణగారిన వర్గాలకు సమానత్వం అందించిన మహనీయుడు అంబేద్కర్: శ్రద్ధ, స్ఫూర్తి కళాశాల ఎండి మధార్



మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ జనవరి 11 ప్రతినిధి



సామాజిక విప్లవ మహోపాధ్యాయుడు, భారత రాజ్యాంగ నిర్మాత డా. బీ.ఆర్. అంబేద్కర్ లేకపోతే ఈ దేశం చీకట్లో మగ్గేదని కీసర శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎండి. మధార్ పేర్కొన్నారు. కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ్ ఆధ్వర్యంలో ఆదివారం 205వ వారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎండి. మధార్ మాట్లాడుతూ, కోట్లాది మంది అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపి, అక్షరాన్ని ఆయుధంగా మలిచిన మహనీయుడు డా. అంబేద్కర్ అని కొనియాడారు. కుల రక్కసి చీకట్లను చీల్చి భారత ప్రజలకు సమానత్వం, ప్రజాస్వామ్యాన్ని అందించిన యోధుడు అంబేద్కర్ అని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్ అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో జ్ఞానమాల కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సుమారు 580 మంది కళాశాల విద్యార్థులతో కలిసి కార్యక్రమానికి హాజరైన ఎండి. మధార్, అంబేద్కర్ సంఘం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. అంబేద్కర్ కృషివల్లే నేడు అణగారిన వర్గాలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నాయని, నేటి యువత ఆయనను ఆదర్శంగాబ తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. పెద్ద ఎత్తున విద్యార్థులు తరలిరావడంతో కీసర ప్రధాన చౌరస్తా పండుగ వాతావరణాన్ని తలపించింది. కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథికి అంబేద్కర్ చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా మండల కమిటీ పోలీసుల సహకారంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గోరంటి ప్రవీణ్, పులిపాక తిరుపతి, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శులు తాళ్ల కిరణ్, కుర్రి పరమేష్, మంచాల మహేష్, ఎంకిరాల నర్సింగ్ రావు, ముఖ్య సలహాదారులు రొండ్ల కృష్ణ, చినింగని ఆనంద్ రావు, మంగళపురి వెంకటేష్, రాగుల రమేష్ ముదిరాజ్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధ్యాపక బృందం, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రకృతి సేవకులు మొక్కల రాజశేఖర్, నైనిక రజువాలకు నాట్యరత్న సేవా పురస్కారం

**భద్రాచలం** అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థలైన తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రచయిత, ఉషోదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ధనాశి ఉషారాణి నేతృత్వంలో భద్రాచలంలోని కమ్మ సత్రంలో ఆదివారం జానపద సంక్రాంతి నృత్య సంబరాలు, జాతీయ తెలుగు భాష కవి సమ్మేళనం, సినీ సంగీత విభావరి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాళ్లూరి ట్రస్ట్ అధ్యక్షులు తాళ్లూరి పంచాక్షరయ్య, మాజీ రోటరీ గవర్నర్ డాక్టర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి, సామాజిక సేవకులు పాకాల దుర్గాప్రసాద్, పి. దేశప్ప, గ్రీన్ భద్రాద్రి గౌరవ అధ్యక్షులు డాక్టర్ గొల్ల భూపతిరావు, రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ సిద్దులు, న్యాయవాది డాక్టర్ ఎస్.జగదీశ్వర్ రావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి.డి.ఎస్.ప్రసాద్, ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య, సూర్యనారాయణ యోగిలు హాజరయ్యారు. రాంప్రసాద్ రెడ్డి, కొమ్మగిరి వెంకటేశ్వర్లు, వెంకన్న, కొట్టూరి నుర్వి రాజశేఖర్, గంగాధర వీరయ్య, రఫి, దగ్గుపాటి విజయ్ గోపాల్ శర్మ, డాక్టర్ గోళ్ల శంకర్‌రావు, గూడె తులసీదాస్, మెలోడీ సింగర్ జె.ఆర్.మూర్తి, గజల్ కవి రాజేష్, నాట్య గురువు ఎల్.జయ మాధురిలకు విశిష్ట సేవారత్న పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ప్రకృతి పరిరక్షణలో విశేష సేవలందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు, 114వ ‘మన్ కీ బాత్’ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చేత ప్రశంసలు పొందిన సింగరేణియన్ మొక్కల రాజశేఖర్‌కు నాట్యరత్న సేవా పురస్కారం అందజేశారు. ఆయన చేస్తున్న నిరంతర మొక్కల నాటకం, పర్యావరణ అవగాహన కార్యక్రమాలను వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రకృతి హరిత దీక్ష సభ్యురాలు నైనిక రజువాకు కూడా నాట్యరత్న సేవా పురస్కారం ప్రదానం చేశారు. మొక్కల రాజశేఖర్ ఆధ్వర్యంలో వేదికపై ఉన్న ముఖ్య అతిథులకు నైనిక రజువా చేతుల మీదుగా పచ్చని మొక్కలు అందజేసి, ప్రకృతి పరిరక్షణ సందేశాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, కళాకారులు, పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.





# జిల్లా కాంగ్రెస్ నాయకులు భట్టు మురళీ నాయక్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటి ప్రచారం



**కొత్తగూడెం** పాల్వంచ--కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల లో భాగంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలనే లక్ష్యంతో 34వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,భట్టు మురళీ నాయక్, భట్టు వీరు,ఉండేటి శాంతి వర్ధన్, పాల్వంచ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బట్టు భట్టు లక్ష్మణ్, బట్టు నాగరాజు, వీరమ్మ , చావా లక్ష్మీ, నాగేంద్ర పాల్గొన్నారు

# సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు

- ఉత్సాహంగా పాల్గొన్న యువతులు,మహిళలు



**లక్ష్మీదేవి పల్లి** సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా లక్ష్మీ దేవి పల్లి మండలం ఎదురు గడ్డ గ్రామ పంచాయతీలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, లలిత దంపతులు మరియు విఘ్నేష్ సహకారంతో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు స్థానిక మహిళలు యువతులు ఉత్సంగా రంగు రంగుల ముగ్గులు వేసి అబ్బుర పరిచారు. సంక్రాంతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లోని కళాత్మకతను ప్రోత్సహించడంతో పాటు, ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించమని నిర్వాహకులు తెలిపారు. గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.

ఈ ముగ్గుల పోటీలకు బహుమతులను వినోద్ సింగ్ దంపతులు,జతిన్ గోల్డ్ సాయి స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బట్టు అరుణ్, ఉపసర్పంచ్ భూక్యా జయ, వార్డు మెంబర్ లు బానోతు లలిత, జీడి చైతన్య మరియు పంచాయతీలోని అందరూ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు బట్టు జుంకీలాల్ మల్లెల యాదగిరి ఉప్పునూతల.లక్ష్మయ్య , స్థానిక యువకులు బి శ్రీను డి.చంటి భూక్యా అభిషేక్, ప్రేమ్,రాంబాబు, జి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# ఉత్కంఠ పోరులో కివీస్‌కు షాక్ సిక్సర్‌తో భారత్‌ను గెలిపించిన రాహుల్.



ఆఖరి వరకూ ఉత్కంఠ రేపిన వడోదర వన్డేలో భారత జట్టునే విజయం వరించింది. ఛేదనలో విరాట్ కోహ్లీ(93), శుభ్‌మన్ గిల్(56) అర్ధ శతకాలతో అలవోకగా గెలుస్తుందనుకున్న టీమిండియా.. కైలీ జేమీసన్ (4-41) తన ఆఖరి స్పెల్‌లో మూడు వికెట్లు తీయడంతో కష్టాల్లో పడింది. శ్రేయస్ అయ్యర్(49)ను బౌల్డ్ అయ్యాక.. కేఎల్ రాహుల్(29 నాటౌట్) ఒత్తిడిలోనూ ఖతర్నాక్ ఇన్నింగ్స్ ఆడాడు. కాలి గాయంతో బాధపడుతున్న వాషింగ్టన్ సుందర్(7 నాటౌట్) సాయంతో జట్టును గెలిపించాడు రాహుల్. క్లార్క్ వేసిన 49వ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు, సిక్సర్‌తో టీమిండియాకు థ్రిల్లింగ్ విక్టరీ అందించాడు. దాంతో, మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.స్వదేశంలో ఇటీవలే దక్షిణాఫ్రికా వన్డే సిరీస్ గెలుపొందిన భారత జట్టు మరో సిరీస్‌ను విజయంతో ఆరంభించింది. ఆదివారం వడోదరలో న్యూజిలాండ్‌పై కాస్త కష్టంగానే గెలుపొందింది. భారీ స్కోర్ దిశగా దూసుకెళ్లిన న్యూజిలాండ్‌ను 300లకే కట్టడి చేసిన భారత్‌కు ఓపెనర్ రోహిత్ శర్మ(26)తన స్టయిల్లో శు భారంభమిచ్చాడు. పవర్ ప్లే తర్వాత గేర్ మార్చాలనుకున్న అతడిని కైలీ జేమసన్ వెనక్కి పంపాడు. ఫామ్‌లేమితో బాధపడుతున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్(56) ఆచితూచి ఆడగా.. విరాట్ కోహ్లీ(93) ఫోర్ల మీద ఫోర్లు కొడుతూ స్కోర్‌బోర్డును ఉరికించాడు.ఈ క్రమంలోనే అతడు అంతర్జాతీయ క్రికెట్‌లో 28వేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. గిల్‌తో కలిసి విరాట్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పి జట్టును గెలుపు దిశగా నడిపాడు. అర్ధ శతకంత తర్వాత గిల్ ఔటైనా కోహ్లీ మాత్రం క్రీజును వదల్లేదు. శ్రేయాస్ అయ్యర్(49)తో కలిసి కివీస్ బౌలర్లను ఒత్తిడిలో పడేశాడు. సెంచరీకి చేరువైన విరాట్‌ను జేమీసన్ ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అదే ఓవర్లో జడేజాను వెనక్కి పంపిన అతడు.. తర్వాత ఓవర్లో అయ్యర్‌ను బౌల్డ్ చేయడంతో ఉత్కంఠ మొదలైంది. అప్పటికీ విజయానికి 53 బంతుల్లో 59 రన్స్ కావాలి.రాహుల్ కూల్‌గా.చూస్తుండగానే మూడు బిగ్ వికెట్లు పడడంతో స్టేడియంలోని ప్రేక్షకులంతా స్టన్ అయ్యారు. అయితే.. హర్షిత్ రానా(29) జతగా కేఎల్ రాహుల్(29 నాటౌట్) సమయోచితంగా ఆడాడు. కివీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో రాహుల్ రిస్క్ తీసుకోలేదు. సాధించాల్సిన రన్‌రేటు పెరిగిపోతుండడంతో హర్షిత్ దూకుడుగా ఆడాడు. రానా ఔటయ్యాక వాషింగ్టన్ సుందర్(7 నాటౌట్) అండగా రాహుల్ జట్టును విజయతీరాలకు చేర్చాడు. క్లార్క్ వేసిన 49వ ఓవర్లో చివరి మూడు బంతుల్ని 4, 4, 6గా మలిచిన అతడు 4 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు

# మార్కెట్ కుప్పకూలినా మీ డబ్బు సేఫ్‌గా ఉంటుంది ఇలా పెడితే చాలు




భారతీయ మ్యూచువల్ ఫండ్ మార్కెట్లో ప్రత్యేక పెట్టుబడి నిధులు రూపంలో కొత్త శకం ప్రారంభమైంది. రూ.10 లక్షల కనీస పెట్టుబడి పరిమితితో ఈ నిధులు సాంప్రదాయ మ్యూచువల్ ఫండ్‌లు, ఖరీదైన పోర్ట్‌ఫోలియో నిర్వహణ సేవలు (్రామీ) మధ్య అంతరాన్ని తగ్గిస్తాయి. బంధన్, ×జ×జ×, 360 వన్ వంటి పెద్ద సంస్థలు ఇప్పుడు మార్కెట్ తిరోగమనాలలో కూడా దీర్ఘకాలిక వ్యూహాల ద్వారా రాబడిని అందించడానికి సన్నద్ధమవుతున్నాయి.సాంప్రదాయ మ్యూచువల్ ఫండ్లలో మార్కెట్ 20 శాతం పడిపోతే, మీ ఫండ్ దాదాపు అదే మొత్తంలో పడిపోతుంది. కానీ కింద, ఫండ్ మేనేజర్లు 25 శాతం వరకు స్వల్పకాలిక ఎక్స్‌పోజర్ తీసుకోవడానికి అనుమతించబడతారు. దీని అర్థం మార్కెట్ పడిపోతుంటే, మేనేజర్లు ఈ పడిపోతున్న స్టాక్‌ల నుండి అడ్వాన్స్‌డ్ డెరివేటివ్‌లను ఉపయోగించడం ద్వారా లాభం పొందవచ్చు, ఇది వారి పోర్ట్‌ఫోలియోలోని నష్టాలను భర్తీ చేస్తుంది.ఈ నిధి రిస్క్‌ను అర్థం చేసుకునే తీవ్రమైన పెట్టుబడిదారుల కోసం. ఇది పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ కంటే చౌకైన ఎంపిక, కనీసం 50 లక్షల రూపాయలు, ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధులు లిక్విడ్ ఫండ్ల మాదిరిగా కాకుండా, డబ్బును వెంటనే ఉపసంహరించుకోలేరు. 15 రోజుల వరకు నోటీసు వ్యవధి ఉండవచ్చు, తద్వారా భయాందోళనలకు గురైన సమయంలో ఫండ్ మేనేజర్ షేర్లను తక్కువ ధరలకు విక్రయించాల్సిన అవసరం ఉండదు.ఈ నిధిని నిర్వహిస్తున్న చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ (జ×ూ) కనీసం రూ.5,000 కోట్ల నిధి నిర్వహణలో 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి.

# అర్ధ సెంచరీలతో రాణించిన కివీస్ ఓపెనర్లు



భారత్, న్యూజిలాండ్(ల మధ్య మూడు వన్డేల సిరీస్?లో భాగంగా ‘(ఆదివారం) వడోదర వేదికగా తొలి మ్యాచ్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో టాస్ గెలిచిన భారత్.. ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన కివీస్ ఓపెనర్లు డేవాన్ కాన్వే(56), హెన్రీ నికోల్స్(62)లు హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. వీరిద్దరు తొలి వికెట్‌కు 117 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ పార్ట్‌నర్‌షిప్‌ను విడగొట్టేందుకు భారత బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. ఎట్టకేలకు 21.4 ఓవర్లో హర్షిత్ రాణా టీమిండియాకు అందించాడు62 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద నికోల్స్.. హర్షిత్ రాణా బౌలింగ్‌లో వికెట్ కీపర్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత కాసేపటికే హర్షిత్ మరో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. 126 పరుగుల వద్ద కాన్వే రూపంలో కివీస్ రెండో వికెట్ కోల్పోయింది. అయితే.. ఈ ఓపెనర్లు ఇద్దరు ఆచితూచి ఆడి.. స్కోర్ బోర్డును ముందుకు నడిపించారు. ఈ భాగస్వామ్యాన్ని విడగొట్టేందుకు టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్(రాష్ట్రబఎఖిఅ +అశ్రీశ్రీ).. 20 ఓవర్లలోనే ఏడుగురు బౌలర్లను ప్రయోగించాల్సి వచ్చింది. ప్రస్తుతం న్యూజిలాండ్ 26 ఓవర్లు పూర్తయ్యేసరికి రెండు వికెట్లు కోల్పోయి.. 140 పరుగులు చేసింది. క్రీజులో విల్ యంగ్(10), డారెల్ మిచెల్(9) ఉన్నారు.

# ఈ బ్యాంకు నుంచి రూ.50 లక్షల రుణం కావాలంటే మీకు ఎంత జీతం ఉండాలి



ప్రభుత్వ రంగ బ్యాంకు బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రస్తుతం కేవలం 7.20 శాతం వడ్డీ రేటుకే గృహ రుణాలను అందిస్తోంది. గత సంవత్సరం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును మొత్తం 1.25 శాతం తగ్గించింది. దీనితో రెపో రేటు 5.25 శాతానికి తగ్గింది. ఆర్బీఐ తీసుకున్న ఈ నిర్ణయం తర్వాత దేశంలోని చాలా బ్యాంకులు గృహ రుణ వడ్డీ రేట్లను గణనీయంగా తగ్గిం చాయి.ఈ మార్పు కారణంగా మధ్యతరగతి వారికి ఇల్లు కొనడం ఇప్పుడు కొంచెం సులభం అయింది. అటువంటి పరిస్థితిలో మీరు బ్యాంక్ ఆఫ్ బరోడా నుండి రూ.50 లక్షల గృహ రుణం తీసుకోవాలనుకుంటే మీ నెలవారీ జీతం ఎంత ఉండాలి ఎంత ఉంటుందో తెలుసుకో వడం చాలా ముఖ్యం.బ్యాంక్ ఆఫ్ బరోడా అందించే కనీస వడ్డీ రేటు 7.20% ఆధారంగా రుణ కాలపరిమితిని బట్టి జీతం అర్హత మారుతుంది. మీరు 30 సంవత్సరాలకు రూ.50 లక్షల గృహ రుణం తీసుకుంటే, మీ నెలవారీ జీతం దాదాపు రూ.68,000 ఉండాలి. 25 సంవత్సరాల రుణానికి మీ నెలవారీ జీతం దాదాపు రూ.72,000 ఉండాలి. అయితే 20 సంవత్సరాల రుణానికి మీ నెలవారీ జీతం దాదాపు రూ.79,000 ఉండాలి. ఈ లెక్కింపు రుణగ్రహీతకు ఇతర యాక్టివ్‌గా ఉన్న రుణాలు లేదా లు ఉన్నాయా? లేదా అనేదానిపై ఆధారపడి ఉంటుంది.రూ.50 లక్షల గృహ రుణంపై ఎంత ఉంటుంది? మీరు రూ.50 లక్షల గృహ రుణం 30 సంవత్సరాలకు తీసుకుంటే మీ నెలవారీ దాదాపు రూ.34,000 ఉంటుంది. 25 సంవత్సరాల రుణంపై దాదాపు రూ.36,000 ఉంటుంది. 20 సంవత్సరాల రుణానికి దాదాపు రూ.39,000 నుండి రూ.39,500 వరకు ఉంటుంది.ఇది కూడా చదవండి: సంవత్సరాలుగా రైలు ప్రయాణం చేసే వారికి కూడా ఈ విషయాలు తెలియకపోవచ్చు.. తెలిస్తే ఆశ్చర్యపోతారు! ఏదైనా బ్యాంకు నుండి రుణం పొందడానికి మంచి క్రెడిట్ స్కోరు చాలా ముఖ్యం. మీ క్రెడిట్ స్కోరు పేలవంగా ఉంటే బ్యాంకు రుణాన్ని ఆమోదించకపోవచ్చు. దీనితో పాటు బ్యాంకు మీ గత రుణ రికార్డు, చెల్లింపుల క్రమబద్ధత, ఆదాయ స్థిరత్వాన్ని కూడా తనిఖీ చేస్తుంది. ఇది మాత్రమే కాదు, రుణం కోసం దరఖాస్తు చేసుకునే ముందు మీ ఆర్థిక స్థితి, చెల్లించే సామర్థ్యాన్ని తనిఖీ చేయడం చాలా ముఖ్యం.

# చాంప్స్ నిఖత్ హుసామ్




న్యూఢిల్లీ: జాతీయ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ బాక్సర్లు నిఖత్ జరీన్, మహమ్మద్ హుసాముద్దీన్ టైటిల్ విజేతలుగా నిలిచారు. శనివారం జరిగిన మహిళల 48-51కిలోల ఫైనల్ బౌట్‌లో నిఖత్ జరీన్ 5-0తో నీతు(హర్యానా)పై అద్భుత విజయం సాధించింది. బౌట్‌లో ఆది నుంచే తనదైన జోరు కనబరిచిన నిఖత్..ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. రెండు సార్లు ప్రపంచ చాంపియన్ అయిన ఈ హైదరాబాదీ రౌండ్ రౌండ్‌కు తన ఆధిక్యాన్ని పెంచుకుంటూ పోయింది.తన పవర్‌ఫుల్ పంచ్‌లకు తోడు జాబ్స్, హుక్స్‌తో అంతగా అనుభవం లేని హర్యానా బాక్సర్‌పై ముప్పేటా దాడి చేసింది. టోర్నీలో సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ టైటిల్‌తో మెరిసింది. మరోవైపు పురుషుల 55-60కిలోల తుది పోరులో మహమ్మద్ హుసాముద్దీన్ 3-2తో దీపక్(ఎస్ఎస్‌సీబీ)పై ఉత్కంఠ విజయం సాధించాడు.ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన పోరులో హుసాముద్దీన్ గెలుపు కోసం తుదికంటా పోరాడాడు. ప్రత్యర్థి నుంచి దీటైన పోటీ ఎదురైనా వెరవకుండా హుసాముద్దీన్ చాంపియన్ ఆటతీరు కనబరిచాడు. ఈ క్రమంలో గాయమైనా వెనుకకు తగ్గలేదు. 50-55కిలోల బౌట్‌లో జాదుమణిసింగ్ 5-0తో పవన్ బర్త్వాల్‌పై ఘన విజయంతో తొలిసారి జాతీయ చాంపియన్‌గా నిలిచాడు. మిగతా బౌట్లలో లవ్లీనా బొర్గోహై(70-75కి) సనామా చానుపై గెలిచి పసిడి సొంతం చేసుకోగా ప్రీతి(51-54కి), ప్రాంజల్ యాదవ్(60-65కి), ప్రియ(57-60కి), అల్ఫియాన్ ఖాన్(80+కి), ఆదిత్య ప్రతాప్(60-65కి), అభినాశ్ జమ్వాల్(75-80కి) టైటిల్ విజేతలుగా నిలిచారు.

# మీకు జిఎస్టి నోటీస్ వచ్చిందా? అది ఇలా ఉంటే వెంటనే చింపి పారేయండి




దేశవ్యాప్తంగా ప్రతిరోజూ వందలాది సైబర్ మోస కేసులు నమోదవుతున్నాయి. ఈ మోసగాళ్ల బారిన పడి ప్రజలు డబ్బు, విలువైన వస్తువులను కోల్పోతున్నారు. అయితే ప్రభుత్వం ఇటువంటి నేరాలను అరికట్టడానికి నిరంతరం కృషి చేస్తుస్తోంది. ఈ విషయంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (జిఎస్టి) ఇప్పుడు +ూ నోటీసులకు సంబంధించి ప్రజలకు హెచ్చరిక జారీ చేసింది. కంపెనీలకు నకిలీ జిఎస్టి నోటీసులు పంపడంపై కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు హెచ్చరిక జారీ చేసింది. అటువంటి మోసపూరిత కేసులను వెంటనే నివేదించాలని పన్ను చెల్లింపుదారులను కోరింది.మోసపూరిత జిఎస్టి నోటీసులు పంపబడుతున్నాయని ప్రైవేట్ కంపెనీలు, వ్యాపారాలను హెచ్చరిస్తూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ( జిఎస్టి హెచ్చరిక జారీ చేసింది. +ూ పన్ను చెల్లింపుదారులు అటువంటి మోసపూరిత కేసులను వెంటనే నివేదించాలని కోరారు. నకిలీ నోటీసులు ఆన్‌లైన్‌లో లేదా వ్యక్తిగతంగా పంపబడుతున్నాయి, నకిలీ అధికారులు కూడా ఫోన్ కాల్స్ చేస్తున్నారు.జదీ×జ ఏం చెప్పిందంటే.మోసగాళ్ళు అధికారిక పత్రాలను కాపీ చేయడం ద్వారా నకిలీ సమన్లను పంపుతున్నారని జదీ×జ తెలిపింది. వారు సెంట్రల్ లోగోలు నకిలీ నంబర్‌లను ఉపయోగించి వాటిని నిజమైనవిగా చూపిస్తున్నారు. పన్ను చెల్లింపుదారులు తమ శాఖ నుండి అందిన ప్రతి కమ్యూనికేషన్ లేదా లేఖలో జాబితా చేయబడిన “డాక్యుమెంట్ ఐడెంటిఫికేషన్ నంబరు ()ని జదీూజు పోర్టల్‌ని సందర్శించి ధృవీకరించాలని బోర్డు సూచించింది. నోటీసు నిజమైనదైతే అది ధృవీకరించబడుతుందని, అలా లేకుంటే వెంటనే తమకు తెలియజేయాలని బోర్డు పేర్కొంది. ఎక్స్‌లో ఒక వినియోగదారుడు +ూ అధికారి నుండి కాల్స్ అందుకున్నట్లు ఫిర్యాదు చేసిన దానికి ప్రతిస్పందనగా జదీ×జ ఈ వివరణ జారీ చేసింది

## ఫ్రెండ్స్ కూడా దూరం పెట్టారు ఎన్నో ఇబ్బందులు పడ్డాను



హీరోగా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత సెకండ్ హీరోగా మారాడు నటుడు శివబాలాజీ. కెరీర్ బిగినింగ్ లో హీరోగా ఆకట్టుకున్న శివబాలాజీ హీరోగా సక్సెస్ కాలేకపోయారు. మంచి సినిమాలు పడ్డప్పటికీ ఆయన హీరోగా ఎక్కువ కాలం రాణించలేకపోయారు. ఆతర్వాత సెకండ్ హీరోగా నటించారు. ముఖ్యంగా ఆర్య, శంభో శివ శంభో సినిమాల్లో తన నటనతో ఆకట్టుకున్నారు. అలాగే చందమామ సినిమాతో హిట్ అందుకున్నారు. ఇక ఇప్పుడు శివబాలాజీ అడపాదడపా సినిమాలు చేస్తూ మెప్పిస్తున్నారు. ఇటీవలే కన్నప్ప సినిమాలో కనిపించారు శివ బాలాజీ. కాగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో శివబాలాజీ మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా.. కానీ బ్రేకప్ అయ్యింది.. దివి ఎమోషనల్ కామెంట్స్వ్యాపారంలో రాణించాలని భావించినప్పటికీ, స్నేహితుల ప్రోత్సాహంతో మోడలింగ్, ఆ తర్వాత సినిమా రంగంలోకి అడుగుపెట్టాను అని తెలిపారు శివబాలాజీ. తెలుగు సినీ పరిశ్రమకు రావడం, తెలుగు అమ్మాయిని పెళ్లి చేసుకోవడం డెస్టినీ అని ఆయన అన్నారు. తమిళనాడులో పుట్టి పెరిగిన శివ బాలాజీ అశోక్ గాడి లవ్ స్టోరీ చిత్రంతో ఆయన కెమెరా ముందుకు వచ్చారు. శివబాలాజీ నటించిన మూడు సినిమాలు వరుసగా డిజాస్టర్ అయ్యాయి. ఆతర్వాత వచ్చిన ఆర్య చిత్రం శివ బాలాజీకి టర్నింగ్ పాయింట్ అయింది. ఆర్యలో తన పాత్ర నెగటివ్ షేడ్ కలిగి ఉన్నప్పటికీ, తన కోఆర్డినేటర్ కుమార్ బాబు ఇచ్చిన సలహాతో ఒప్పుకున్నానని చెప్పారు. ఈ చిత్రం భారీ విజయం సాధించడంతో శివ బాలాజీకి ఇండస్ట్రీలో ఒక గుర్తింపు లభించింది.13 ఏళ్లకే పెళ్లైంది.. ఇండస్ట్రీలో చాలా మంది నన్ను అలా చేయమని అడిగారు..ఆర్య తర్వాత సంక్రాంతి వంటి ఫ్యామిలీ సినిమాల్లో మంచి పాత్రలు లభించాయి. ఆ తర్వాత చందమామ చిత్రం ఆయనకు మరింత ప్రజాదరణను తెచ్చిపెట్టిందని అన్నారు. తన తండ్రి మొదట సినీ రంగ ప్రవేశాన్ని వ్యతిరేకించినా, తన తల్లి మద్దతు ఇచ్చారని తెలిపారు. తన మొదటి జీతం రూ. 40,000 అని, సినిమా పూర్తయ్యాక రూమ్ లేక, ఆర్థికంగా ఇబ్బందులు పడి, ఒకానొక దశలో నెల రోజుల పాటు రోజుకు ఒక పూట మాత్రమే ఆహారం తీసుకున్నానని గుర్తు చేసుకున్నారు. ఈ కష్టాలన్నీ తనకు జీవితాన్ని నేర్పాయని, సినిమా ఫ్లాప్ అయినప్పుడు సన్నిహితులు కూడా దూరం పెట్టేవారని తెలిపారు. ప్రస్తుతం కథల ప్రాధాన్యత పెరిగినందున ఎలాంటి పాత్రలు చేయడానికైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు శివబాలాజీ.

## ఆ హీరో చెప్పినవన్నీ అబద్దాలే.. అసలు విషయం బయటపెట్టిన దర్శకుడు తేజ



దర్శకుడు తేజ ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించారు. ఒకప్పుడు వరుస సినిమాలతో అలరించారు తేజ.. చివరిగా ఆయన తెరకెక్కించిన అహింస సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. గతంలో తేజ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. పెద్ద హీరోలతో సినిమాలు చేయడానికి వారు డేట్లు ఇవ్వరని, కాబట్టి మీడియం లేదా చిన్న బడ్జెట్ చిత్రాలనే తాను ఎంచుకుంటానని చెప్పారు. మంచి కథ ఉంటేనే సినిమా తీస్తానని, పెద్ద హీరోల వెంట పడనని ఆయన స్పష్టం చేశారు. మహేష్ బాబుతో తీసిన 'నిజం' సినిమా గురించి ప్రస్తావించగా, ఆ సమయంలో మహేష్ బాబు బాబీ వంటి ఫ్లాప్‌లో ఉన్నారని, అందుకే ఆయనతో ఆ సినిమా చేయగలిగానని తేజ అన్నారు.అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా.. కానీ బ్రేకప్ అయ్యింది.. దివి ఎమోషనల్ కామెంట్స్బి.ఏ. రాజుగారి చొరవతోనే నిజం సినిమా సెట్ అయ్యిందని, తాను ఎప్పుడూ అవకాశాల కోసం పెద్ద హీరోలను అడగనని, హిట్ లో ఉన్న స్టార్ల దగ్గరికి వెళ్ళనని అన్నారు. ప్రస్తుతం తనకు ప్రతి సినిమాలో కొంత షేర్ ఉంటుందని, ఒక మంచి హిట్ తర్వాత పూర్తిస్థాయి నిర్మాతగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. తన ప్రయాణం దర్శకుడిగానే కాకుండా కథ రచయితగా కూడా కొనసాగుతుందని అన్నారు. కుటుంబ విషయాలపై మాట్లాడుతూ, తన కొడుకు సినీ రంగ ప్రవేశం చేయాలనుకుంటున్నాడని తేజ పేర్కొన్నారు. కొడుకు దర్శకత్వ కోర్సు పూర్తి చేసి అమెరికాలో శిక్షణ కూడా తీసుకున్నాడని, ప్రస్తుతం హీరోగా పరిచయం కావాలనే ఆసక్తి చూపిస్తున్నాడని తెలిపారు.13 ఏళ్లకే పెళ్లైంది.. ఇండస్ట్రీలో చాలా మంది నన్ను అలా చేయమని అడిగారు..జె.డి. చక్రవర్తి తన ప్రేమకథ గురించి చెప్పిన విషయాలను తేజ ఖండించారు. జేడీ చక్రవర్తి చెప్పినవన్నీ సోది, అబద్ధాలు అని కొట్టిపారేశారు. తన పెళ్లిని అక్కినేని వెంకట్ గారు, జ్యోత్స్న అక్కినేని గారు నిశ్చయించారని తేజ స్పష్టం చేశారు. నాగేశ్వరరావు గారి కోడలు జ్యోత్స్న గారు తన పెళ్లి పెద్దగా వ్యవహరించారని, అలాగే తనను పెళ్లికొడుకు చేసింది వెంకట్ అక్కినేని గారి ఇంట్లోనే అని వివరించారు. హైదరాబాద్‌లోని కంట్రీ క్లబ్‌లో వివాహం జరిగిందని తెలిపారు. ఆ సమయంలో తనకు ఇల్లు, కారు ఏమీ లేవని, జ్యోత్స్న అక్కినేని గారు సలహా ఇవ్వగా, పెళ్లికి వారం రోజుల ముందు అద్దె ఫ్లాట్, ఐదు రోజుల ముందు కారు కొన్నానని తేజ గుర్తుచేసుకున్నారు. అప్పటికి తాను 'రాత్రి', 'అంతం' వంటి సినిమాలకు కెమెరామెన్‌గా పనిచేశానని, వర్మ క్రియేషన్స్ ఆఫీసులో, అన్నపూర్ణ స్టూడియోస్ కాటేజ్‌లలో నివసించేవాడినని తెలిపారు తేజ.

## తస్సాదియ్యా 56 ఏళ్ల వయసులో ముట్టుకుంటే కందిపోయే అందం



ప్రస్తుతం ఆ హీరోయిన్ వయసు 56 సంవత్సరాలు. కానీ ఇప్పటికీ ఆమె పాతికేళ్ల అమ్మాయిలాగే కనిపిస్తుంది. ఒకప్పుడు తొలి చిత్రంతోనే స్టార్ డమ్ సంపాదించుకున్న ఆమె.. ఆ తర్వాత మళ్లీ సినిమాలు చేయలేదు. కానీ ఇప్పుడు సోషల్ మీడియాలో మాత్రం వరుస పోస్టులతో తెగ సందడి చేస్తుంది. తాజాగా తన ఫిట్‌నెస్ మంత్రం చెప్పుకొచ్చింది.బాలీవుడ్ ఎవర్ గ్రీన్ బ్యూటీలలో ఒకరైన నటి భాగ్యశ్రీ గురించి చెప్పక్కర్లేదు. 1989లో సల్మాన్ ఖాన్ సరసన 'మైనే ప్యార్ కియా' చిత్రం సినీరంగంలోకి అడుగుపెట్టింది. తొలి చిత్రంతోనే విపరీతమైన పాపులారిటీని సొంతం చేసుకుంది. అందులో తన అందం, నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది.బాలీవుడ్ ఎవర్ గ్రీన్ బ్యూటీలలో ఒకరైన నటి భాగ్యశ్రీ గురించి చెప్పక్కర్లేదు. 1989లో సల్మాన్ ఖాన్ సరసన 'మైనే ప్యార్ కియా' చిత్రం సినీరంగంలోకి అడుగుపెట్టింది. తొలి చిత్రంతోనే విపరీతమైన పాపులారిటీని సొంతం చేసుకుంది. అందులో తన అందం, నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది.ఇప్పుడు ఆమె వయసు 56 సంవత్సరాలు. కానీ ఇప్పటికీ ఆశ్చర్యపరిచే ఫిట్‌నెస్ లుక్స్ తో పాతికేళ్ల అమ్మాయిల కనిపిస్తుంది. వయసు కేవలన నంబర్ అనే మాటను నిజం చేస్తుంది. తాజాగా ఈ హీరోయిన్ తన లుక్స్, ఫిట్‌నెస్ మంత్రంను వెల్లడించింది. ఇప్పుడు ఆమె వయసు 56 సంవత్సరాలు. కానీ ఇప్పటికీ ఆశ్చర్యపరిచే ఫిట్‌నెస్ లుక్స్ తో పాతికేళ్ల అమ్మాయిల కనిపిస్తుంది. వయసు కేవలన నంబర్ అనే మాటను నిజం చేస్తుంది. తాజాగా ఈ హీరోయిన్ తన లుక్స్, ఫిట్‌నెస్ సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే భాగ్యశ్రీ, తన ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి తరచుగా చిట్కాలను పంచుకుంటుంది. ఆమె 'కెటిల్‌బెల్ స్వింగ్స్' అనే వ్యాయామం చేసే టెక్నిక్‌ను తెలిపింది. ఇది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, మొత్తం శరీరాన్ని బలపరిచే మాయా వ్యాయామం అని ఆమె చెప్పింది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే భాగ్యశ్రీ, తన ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి తరచుగా చిట్కాలను పంచుకుంటుంది. ఆమె 'కెటిల్‌బెల్ స్వింగ్స్' అనే వ్యాయామం చేసే టెక్నిక్‌ను తెలిపింది. ఇది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, మొత్తం శరీరాన్ని బలపరిచే మాయా వ్యాయామం అని ఆమె చెప్పింది.హిప్ థ్రస్ట్: కెటిల్‌బెల్‌ను స్వింగ్ చేసేటప్పుడు, చేతుల బలం కంటే హిప్ థ్రస్ట్ చాలా ముఖ్యం. బరువును చేతులతో లాగకూడదని తెలిపింది. అలాగే శ్వాస వ్యాయామాలు చాలా ముఖ్యమని తెలిపింది. ఆమె తన ఆహారం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటుంది. రోజుకు 30 నుండి 40 నిమిషాలు మాత్రమే వ్యాయామం ముఖ్యమంటుంది.

## అందుకే అలాంటి ఫోటోలు షేర్ చేస్తున్నా




తెలుగు ముద్దుగుమ్మ అనన్య నాగళ్ల వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. మల్లేశం సినిమాతో హీరోయిన్ గా మారిన ఈ చిన్నది వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తుంది. మల్లేశం సినిమా తర్వాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన వకీల్ సాబ్ సినిమాలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసింది. కానీ ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ఈ అమ్మడు నటించిన సినిమాలు వరుసగా విడుదలవుతున్నప్పటికీ అవి హిట్ టాక్ తెచ్చుకోలేకపోతున్నాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అనన్య ఆసక్తికర కామెంట్స్ చేసింది.అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా.. కానీ బ్రేకప్ అయ్యింది.. దివి ఎమోషనల్ కామెంట్స్అనన్య ముంబై నుండి వచ్చిన వారికి అవకాశాలు త్వరగా లభిస్తాయని అన్నారు. అయితే, తెలుగు అమ్మాయిలకు ఇండస్ట్రీలో లాంగ్ కెరీర్ ఉంటుందని ఆమె గట్టిగా నమ్ముతున్నట్టు తెలిపింది. తెలుగు అమ్మాయిలం లాస్ట్ ఐదు, ఆరు సంవత్సరాల నుంచే వస్తున్నాము. మరో ఐదు సంవత్సరాల తర్వాత చూసుకున్నా మేము ఇక్కడే ఉంటాము అని ఆమె అన్నారు. మొదట్లో తానూ ముంబై నుండి వచ్చిన వారికి ఎక్కువ అవకాశాలు వస్తాయనుకున్నానని, కానీ గత రెండు సంవత్సరాలుగా తన తన ఆలోచన మారింది అని అనన్య తెలిపింది. వారికి ఎక్కువ అవకాశాలు వచ్చినా, తెలుగు నటీమణులకు కెరీర్‌లో నిలదొక్కుకునే అవకాశం ఎక్కువ ఉంటుందని అనన్య తెలిపింది.13 ఏళ్లకే పెళ్లైంది.. ఇండస్ట్రీలో చాలా మంది నన్ను అలా చేయమని అడిగారు..అలాగే మల్లేశం, ప్లే బ్యాక్, వకీల్ సాబ్ వంటి సినిమాలలో సాంప్రదాయక పాత్రలలో కనిపించిన అనన్య, తన లుక్ ను మార్చుకోవడం గురించి మాట్లాడుతూ.. మొదట్లో ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫ్యాషనబుల్ ఫోటోలు ఉన్నప్పటికీ, ఈ మూడు సినిమాల తర్వాత ప్రజలు తనను కేవలం సాంప్రదాయక నటిగానే చూశారని తెలిపింది. శాకుంతలం చిత్రం షూటింగ్ సమయంలో గ్లామరస్ ఫోటోషూట్స్ చేయడం వల్ల తనలో బీడియం పోయిందని తెలిపింది.. నటులు 360 డిగ్రీలలో అన్నింటినీ అన్వేషించాలని తెలిపింది. అందుకే సోషల్ మీడియాలో గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తున్నా అని తెలిపింది. అలాగే ఇటీవల సైమా అవార్డ్స్ లో ఆమె గ్లామరస్ లుక్ గురించి మాట్లాడుతూ.. పబ్లిక్ ఈవెంట్ లో అంత గ్లామరస్ గా కనిపించడం తనకు అదే మొదటిసారి అని అనన్య తెలిపింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

## ఆ నటి శవపేటిక మీద నా పేరు చూసి తట్టుకోలేకపోయా




ప్రముఖ నటుడు శివాజీ రాజా.. గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. విలన్ గా, కమెడియన్ గా, అలాగే క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించారు శివాజీ రాజా. ఎన్నో సినిమాల్లో విలక్షణ పాత్రలు చేసి ఆకట్టుకున్నారు శివాజీ రాజా.. ప్రస్తుతం ఆయన సహాయక పాత్రలు చేస్తూ అక్కట్టుకుంటున్నారు శివాజీ రాజా. అలాగే పలు ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో శివాజీ రాజా మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ ఇంటర్వ్యూలో శివాజీ రాజా మాట్లాడుతూ.. తన స్నేహితుడు, నటుడు శ్రీహరి గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. శ్రీహరికి ఒక్కరో ఇద్దరో స్నేహితులు కాదని, ఆయనకు అనేకమంది స్నేహితులు ఉన్నారని తెలిపారు శివాజీ రాజా..అతన్ని పిచ్చి పిచ్చిగా ప్రేమించా.. కానీ బ్రేకప్ అయ్యింది.. దివి ఎమోషనల్ కామెంట్స్అలాగే శ్రీహరి ఆరోగ్యం స్నేహితుల కారణంగానే పాడైందనే ఆరోపణల్లో నిజం లేదు అని శివాజీ రాజా అన్నారు. శ్రీహరితో తన ఎంటైర్ కెరీర్‌లో కేవలం ఐదు, ఆరు సార్లు మాత్రమే కలిసి మద్యం సేవించినట్లు తెలిపారు. శ్రీహరికి పాన్‌పరాగ్ మానేయమని, వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని తాను స్వయంగా సలహా ఇచ్చానని గుర్తు చేసుకున్నారు. ఒక వ్యక్తి తన వ్యసనాన్ని తానే మానేయాలని లేదా కుటుంబ సభ్యుల సలహా తీసుకోవాలని సూచించారు. తాను ధూమపానం మానేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, చిరంజీవి గారికి మాట ఇచ్చిన తర్వాతే తాను పూర్తిగా మానేసినట్లు తెలిపారు. శ్రీహరి ఆరోగ్య క్షీణత తనకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించిందని శివాజీ రాజా అన్నారు.13 ఏళ్లకే పెళ్లైంది.. ఇండస్ట్రీలో చాలా మంది నన్ను అలా చేయమని అడిగారు.శ్రీహరి చాలామంది డైరెక్టర్లకు జీవితాలను ఇచ్చారని, ఈసీ మీటింగ్‌లకు కూడా ఎక్కువ కష్టపడేవారని, అందరినీ కలుపుకుపోయేవారని నిమిత్తం వెళ్ళినప్పుడు శకుంతలకు గుండెపోటు వచ్చిందని, డబ్బులు లేక ఆసుపత్రిలో ఇబ్బంది పడుతున్నారని తెలిసి, తాను ఉన్నానని, మిగతా వాడు నన్ను బంగారంలో చూసుకుంటాడు అని ప్రెస్ మీట్‌లో చెప్పిన మాటలను శివాజీ రాజా గుర్తు చేసుకున్నారు. ఆమె మరణానంతరం పార్థివ దేహం తీసుకువెళ్లే పెట్టె మీదమీద శివాజీ అనే పేరు రాసి ఉండటంచూసి తట్టుకోలేకపోయా.. దర్శకుడు తేజతో తనకున్న అనుబంధం గురించి మాట్లాడుతూ, తేజ చాలామందిని పరిచయం చేసి స్టార్‌లను చేశారని అన్నారు. తేజకు తనంటే చాలా ఇష్టమని, తేజ తన కోపాన్ని అదుపు చేసుకోలేకపోయినా, పది నిమిషాల తర్వాత మామూలుగా మారిపోతాడని, తాను, భరణి తేజకు చాలా సన్నిహితులమని శివాజీ రాజా వివరించారు.

## అరబిక్‌లో ఉన్న ఖురాన్‌ను అవపోసన పట్టిన జేడీ చక్రవర్తి



ప్రముఖ నటుడు, దర్శకుడు జేడీ చక్రవర్తి తన జ్ఞాన సముపార్జన పట్ల ఆసక్తిని పంచుకున్నారు. దర్శకుడిగా, రచయితగా, నటుడిగా అన్ని విషయాలను తెలుసుకోవాలని తాను కోరుకుంటానని ఆయన వివరించారు. ఈ క్రమంలోనే భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి అనేక పవిత్ర గ్రంథలను చదివినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా ఒక కొటేషన్ చెప్పినా లేదా దానికి సంబంధించి ఏదైనా చేయాలనుకున్నా వాటిపై అవగాహన ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఇవన్నీ మంచి పవిత్ర గ్రంథలని, వీటిని చదవడంలో ఎటువంటి తప్పు లేదని ఆయన స్పష్టం చేశారు.ఖురాన్‌ను అరబిక్ భాషలో ఎలా నేర్చుకున్నారని అడిగిన ప్రశ్నకు, ఏదైనా తెలుసుకోవాలని ఇష్టపడితే, ఏ భాషనైనా నేర్చుకోవచ్చని జేడీ చక్రవర్తి బదులిచ్చారు. నేను అందరికీ చదవండి.. నేర్చుకోండి అనే సందేశం ఇస్తానని ఆయన వెల్లడించారు. ఈ విధంగా ఆయన విభిన్న గ్రంథలపై తనకున్న ఆసక్తిని, అధ్యయన పద్ధతిని తెలియజేశారు.శివ సినిమాతో నటుడిగా తెరంగేట్రం చేసిన జేడీ చక్రవర్తి.. ఆ తర్వాత కాలంలో హీరోగా స్టార్ స్టేటస్ అందుకున్నారు. 2023లో వచ్చిన దయ వెబ్ సిరీస్ తర్వాత ఆయన మరో ప్రాజెక్ట్ ఒప్పుకోలేదు.